
# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి ప్రచురణ

ఉగాది సంచిక : ఏప్రిల్ - జూన్ 2021




**Telugu Jyothi**
April - June 2021

A Literary Magazine from
**Telugu Fine Arts Society**

# తెలుగు కళా సమితి
## Telugu Fine Arts Society

ఈ ఉగాది ఉషోదయ శుభవేళ
మీ ఇంట వెలగాలి ఆనందాల హేల
మల్లెలూ, మావిచిగురు,కోయిల పాటలతో పాటు
ఈ కొత్త ఋతువు మీ అందరికీ సుఖసంతోషాలు
ఆయురారోగ్యాలూ అందిచాలని ఆశిస్తూ...



తెలుగు కళాసమితి సభ్యులకు శ్రేయోభిలాషులకు

## ప్లవనామ సంవత్సర
## ఉగాది శుభాకాంక్షలు

From

**TFAS Executive Committee**

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A 501(c) not for profit corporation: Tax Id# 22-2534166

P O Box 278, Edison, NJ 08818 http://www.tfas.net



**Board of Trustees 2020-2022**

**President**
Sreedevi Jagarlamudi
(732) 470-7055
president@tfas.net

**Vice-President/ Secretary**
Bindu Yalamanchili
(908) 240-3167
secretary@tfas.net

**Treasurer**
Jyothi Gandi
(732) 208-9599
treasurer@tfas.net

**Cultural**
Anuradha Para
(201)312-5335
events@tfas.net

**IT Services**
Anuradha Dasari
(908) 907-1502
it@tfas.net

**Membership Services**
Srinivas Cheruvu
(732) 447-6686
membership@tfas.net

**Community Services**
Ravi Annadanam
(917) 355-5503
community@tfas.net

**Advisors**
Anand Paluri (Chair)
Sudhaker Rayapudi
Ram Kolluri
Dr. Janani Krishna
Hari Eppanapally

**Telugu Jyothi**
Vignan Kumar Utukuri
Editor


## అధ్యక్షురాలి కలం నుండి...

**March 31,2021**



తెలుగు కళా సమితి సభ్యులకు ఆత్మీయులకు మరియు శ్రేయోభిలాషులకు ముందుగా శ్రీ ప్లవ నామ ఉగాది మరియు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు. మీరందరూ ఈ పండుగలను మీ కుటుంబ సభ్యులతో చక్కగా ఆనందంగా జరుపుకున్నారని ఆశిస్తున్నాను.

ఇకపోతే ఈ Covid-19 మహమ్మారి ఉచ్చులో చిక్కుకుని అప్పుడే సంవత్సరం పైనే అయింది ఇంకా మనం Normal life style కి దూరంగా ఉన్నాము. ఈ పరిస్థితుల్లో మనం కలిసి వేడుకలు జరుపుకో లేక పోతున్నాము అందుకే మరోసారి టెక్నాలజీ ఆసరాగా virtual world లో మీకు దగ్గర అవుతున్నాము. సంక్రాంతి తర్వాత మార్చిలో TFAS prestigious event అయినా Trimurthy (Sri Diskhitar, Sri Tyagaraja, Sri Syamasatri ) celebrations ను దిగ్విజయంగా నిర్వహించాము. ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసిన హెల్ప్ ఫౌండేషన్ మరియు పోలేపల్లి ఫౌండేషన్ వారికి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

అలాగే కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉగాది మరియు శ్రీ రామ నవమి వేడుకలను ఏప్రిల్ 24న మీ ముందుకు తీసుకు వచ్చాము. దీనిలో భాగంగా పంచాంగ శ్రవణం, శ్రీ గరికపాటి నరసింహ రావు గారి చే ఉగాది విశిష్టత మరియు కుటుంబ సంబంధాలు- యువత బాధ్యత అనే అంశం గురించి మంచి విషయాలు మీకు అందజేసాము. ఈ ఉగాది వేడుకల సందర్భంగా ఉగాది పచ్చడి లో ఉన్న తీపి తో పాటు చేదు ను తలచుకుంటూ గత సంవత్సరం మనల్ని విడిచి వెళ్ళిన ప్రఖ్యాత గాయకులు శ్రీ ఎస్పీ బాలు గారిని మరియు ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి శ్రీ శోభా నాయుడు గార్లని ఈ సందర్భంగా తలుచుకొని నివాళులర్పించాము. అలాగే మన స్థానిక చిన్నారుల ఆటపాటలతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాము. ఈ వేడుకలను స్పాన్సర్ చేసిన Somireddy Law Group, Coldwell Bankers, NY Life, Genomic Diagnostics NA వారికి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ఈ కార్యక్రమాలను లైవ్ లో మిస్సయిన వారికి మళ్లీచూసే అవకాశం కల్పిస్తూ యూట్యూబ్ లింకులు మీతో షేర్ చేస్తున్నాను. అలాగే మీ అందరినీ మన TFAS యూట్యూబ్ ఛానల్ కు subscribe చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. మన యూట్యూబ్ ఛానల్ లో ఇప్పటివరకు మన తెలుగు కళా సమితి నిర్వహించిన కార్యక్రమాలను చూడగలరు.

Watch Trimurthy Day Celebrations using: https://youtu.be/kjT23NK214k
and Ugadi Vedukalu: https://www.youtube.com/watch?v=FkENCrA4nPA&t=146s

Please subscribe to our youtube channel TFAS Media) :
https://www.youtube.com/channel/UCkaznxGuQacYcUp0WAq7Jlg

మీరందరూ Vaccine తీసుకున్నారని , ఇంకా తీసుకోని వాళ్ళను తీసుకోమని కోరుతూ ఈ ప్లవ నామ సంవత్సరం మనందరికీ మంచి జరగాలని, మనమందరం త్వరలో కలుసుకోవాలని ఆశిస్తూ... సర్వేజనః సుఖినోభవంతు!!

మీ సేవలో
జాగర్లమూడి శ్రీదేవి
అధ్యక్షురాలు

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2020 - 2022



Sreedevi Jagarlamudi
President



Bindu Yalamanchili
Secretary



Jyothi Gandi
Treasurer



Anu Para
Cultural Chair



Anuradha Dasari
IT Chair



Srinivas Cheruvu
Membership Chair



Ravi Annadanam
Community Chair

## Advisory Board



Anand Paluri
Chair



Ram Kolluri
Member



Sudhakar Rayapudi
Member



Dr. Janani Krishna
Member



Hari Eppanapally
Member

## Telugu Jyothi

Utukuri Vignana Kumar
Editor



# సంపాదకీయం

క్రితం ఏడు ఈపాటికి భారత దేశం కోవిడ్ పరిస్థితిని ఎంతో బాగా ఎదుర్కొన్నదని సంతోషపడ్డాం. ఈ ఏడు అంతా తలకిందులైంది. మనందఱం ఆశా భావంతో ఉగాది పచ్చళ్ళో ఎంత తీపి కలుపుకున్నామో అదేమీ పని చేసినట్లు లేదు. మన ప్రారబ్ధమనుకున్నా, మోడీ గారి ప్రయత్న లోపమనుకున్నా ఏది ఏమైనా మారణహోమం త్వరలో ఆగే పద్ధతి కనబడటంలేదు. ఇక్కడనుండి మనం చేయగలిగిందల్లా చేద్దాం.

ఆక్సిజెన్ ని ప్రాణవాయువంటాం, అది నూటికి వేయి పాళ్ళు నిజం అ నిపిస్తున్నది. మీరు ఆక్సిజన్ సహాయం చేయాలనుకుంటే:

https://www.cognitoforms.com/Tfas1/DonationToTFASNJORG
Oxygen Concentrator - American Telugu Association
AAPI Donation for Medical Oxygen to India – AAPI Events (aapiusa.org)
Sewa International - Covid 19 - Support Bharath, Fundraiser (sewausa.org)
Support Swasth & ACT Grants to procure Oxygen concentrators for India | Milaap

మనలో కొంత మంది వైద్యులు Telemedicine సహాయం చేస్తున్నారు. మీరు అలా చేయూత నిద్దామనుకుంటే:

www.doctorswithoutborders.org
www.eglobaldoctors.com
www.mdtok.com
www.Click2Clinic.com

మన కళా సమితి సభ్యులు, డాక్టర్ సునీత గారి విజ్ఞాపన లో మఱికొన్ని వివరాలున్నాయి (    పేజీలో) చూడండి.

సంభవామి యుగే యుగే అన్న వాడు ఎక్కడున్నాడో ఎప్పుడు దిగివస్తాడో?

## సంపాదక వర్గం

**ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (సంపాదకులు)**, ఉప్పల అనంత సుధాకర్, తాడేపల్లి కుమార్, లంకా వేంకట కృష్ణా రావ్, బొగ్గవరపు లవకుశ, తిప్పాభొట్ల రవిశంకర్, తాతా వేంకట సత్య ప్రభాకర మూర్తి

**తెలుగు కళా సమితి ప్రతినిధులు**

పారా అనురాధ

# విషయ సూచిక


అధ్యక్షురాలి కలం నుండి 3

సంపాదకీయం 5

పునఃసృష్టి – వెగ్గలం ఉషఃశ్రీ 7

ఇదీ ఓ  సమస్యే – పి.వి.రమణ రావు 9

స్త్రీ మూర్తి – రఘువర్మ 12

అమ్మా ఎక్కడున్నావు  – రాంభక్త పద్మావతి 12

సహ పంక్తి – అనన్య 14

పచ్చని పందిరి – ములుగు లక్ష్మీ మైథిలి 17

తరాల సమస్య – ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి 18

ఆశ  – శ్రీదేవి 19

మనకెందుకులెద్దూ  – అప్పరాజు నాగజ్యోతి 21

అన్వేషణ – వైద్యుల మధుకర్ 24

సంపూర్ణ చంద్రోదయం – చెన్న  రామ మూర్తి 26

తడిసిన హృది – నాగజ్యోతిశేఖర్ 30

నేను జీవిస్తూనే  ఉండాలి ... – రాధారాణి  పూజారి 35

అమ్మా నన్ను క్షమించు – చొక్కర తాతా రావు 36

ఎరుపెక్కిన మట్టి  – డి.నాగజ్యోతిశేఖర్ 39


**TFAS Event Flyers**


ఉగాది సంబరాల నివేదిక 34

Trimurthy Day Celebrations Report 34


**Opinions expressed in this volume are those of the authors and not of TFAS.**

# పునఃసృష్టి
## వెగ్గలం ఉషఃశ్రీ

ఒక్కసారిగా గగన తలాన ఏదో అలజడి...!
కారుమేఘాల దాఁగుడుమూఁతలాటలో
నవ్వుల పువ్వుల మెరుపులు...
ఆనందపు కేరింతల ఉరుములు...
నేలను చేరలేని నింగి విరహ వేదన
వర్షపు జల్లుల సిరాను చేబూని
ఒక్క పరుగున దిగివచ్చి...
చినుకులుగా రాలి
ప్రతి వాడిన పూవునూ ముద్దిడుతూ...
మూతి ముడిచిన ప్రతి ఆకునూ
ఆప్యాయంగా పలుకరిస్తూ...
కడప్రాణంతో కొట్టుమిట్టాడుతున్న
ప్రతి గడ్డి పోచకూ శ్వాసనందిస్తూ...
బీటలుబారిన పుడమి దేహముకు
వాన నీటి మలాము రాస్తూ...
విరిసిన హరివిల్లు కలముతో
వన్నె చిన్నెల మధుర
ప్రేమ కావ్యమును లిఖించనారంభించింది!
గాలిలో తేలుతూ
గమ్యమెరుగని పయనము చేస్తున్న
పలు ఫలపుష్పాల బీజాలను
పుడమి తల్లి గర్భవాసమున నిలిపి
ప్రకృతి పునఃసృష్టికి శ్రీకారం చుట్టింది !
ప్రతి యేటా కొత్త చివురులతో కనువిందు చేసే
మధురమైన ఈ ప్రేమ కావ్యం
మనోఫలకంపై నిలిచే అపురూప దృశ్యం!



అమెరికాలో ప్రచురితమయ్యే మొట్టమొదటి గ్లోబల్ తెలుగు పత్రిక

# తెలుగు టైమ్స్

మనవాళ్లు మనభాష

www.telugutimes.net

18వ వార్షికోత్సవం

Vol.18 Issue: 1 | THE FIRST GLOBAL TELUGU NEWSPAPER | 16 - March - 2021

డా॥ అనుపమ గొట్టిముక్కల
ప్రెసిడెంట్ ఎలెక్ట్
AAPI

లక్ష్మీ దేవినేని
ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్
TANA

మధు బొమ్మినేని
ప్రెసిడెంట్ ఎలెక్ట్-2023
ATA

శ్యామ రెడ్డి
పాస్ట్ ప్రెసిడెంట్
NATA

అరుణ గంటి
వైస్ చైర్మన్
NATS

## మహిళలు.. మీకు జోహార్లు !

తెలుగు టైమ్స్ 18వ వార్షికోత్సవవేళలో
మహిళా నాయకురాళ్లతో ప్రత్యేక శీర్షిక

ఝాన్సీరెడ్డి
ప్రెసిడెంట్
WETA

కవిత చల్ల
ప్రెసిడెంట్
TDF

శిరీషా తూనుగుంట్ల
ఉమెన్ సర్వీసెస్ కోఆర్డినేటర్
TANA

లలిత శెట్టి
ప్రెసిడెంట్
TAGDV

శ్రీదేవి జాగర్లమూడి
ప్రెసిడెంట్
TFAS

సుధారాణి కొండపు
ప్రెసిడెంట్
CATS

శైలజ అడ్లూరు
పాస్ట్ ప్రెసిడెంట్
TAGDV

ప్రియా కొర్రపాటి
చైర్-బిజినెస్ సెమినార్
NATA

మంజు భార్గవ
సెక్రటరీ
NJTA

రమ కుమారి వనమ
ప్రెసిడెంట్
NYTTA

ఉమ కటికి
ప్రెసిడెంట్
TAGC

శిరీషా బత్తుల
పాస్ట్ ప్రెసిడెంట్
BATA

సాయిసుధ పాలడుగు
ప్రెసిడెంట్
GWTCS

# ఇదీ ఓ సమస్యే

**పి.వి.రమణ రావు**

ఎండ ఓ మోస్తరు తీవ్రతతోనూ, వాతావరణం అతి ఉక్కగానూ ఉంది. సముద్రతీరం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నా, భర్తమీద కినుకతో మౌనం వహించిన ఆలిలా పిసరంత గాలి కూడా వెయ్యటల్లేదు. వేళ్లకి నీళ్లందక ఎండుబారిపోయి, గోధుమ వర్ణంలోకి మారిపోతూన్న ఆకులతో స్తంభించిపోయిన దారిపక్క వృక్షాలు చలనరహితమైన త్రిదిశ వర్ణచిత్రాల్లా కనబడ్తున్నాయి. సూర్యుడూ, భూమీ, నీరూ, ఆకాశమూ జనావళిమీది ఆగ్రహంతో ఒక్కసారి కలిసికట్టుగా తమ కసిని చూపిస్తున్నట్టుగా ఉంది. భద్రిరాజు మనసు అవమానంతో ఉడికిపోతుండగా, తన చుట్టూ ఉన్న ప్రపంచం మంటలతో భస్మమైపోతోందన్న ఆక్రోశంతో మంథనా కాలేజీ నుంచి సైకిలు మీద తిరిగివచ్చేశాడు.

"ఏం మధ్యాహ్నమే తిరిగి వచ్చేశావు? కాలేజీలో చేరి నాలుగు రోజులు కూడా కాలేదు. ఇలా క్లాసులు ఎగ్గొడితే ఇంటరెలా గట్టెక్కు తావు, డాక్టరెలా అవుతావు?" తండ్రి సోమరాజు కాస్త పోపులో పేలుతున్న ఆవగింజల్లా చిటపటలాడుతూ అడిగాడు.

"మార్చిలో పరీక్షలైయ్యాయి. ఇంకా ఫలితాలు రాలేదు. నా రికార్డు చూసి మంథనా మహాశయులు ముందస్తుగానే అడ్మిషన్ ఇచ్చేసినప్పుడు చంకలు గుద్దుకొన్నావు. ఇంకా మెదడు చల్లారకుండానే అప్పుడే క్లాసులు మొదలు పెట్టేశారు. మొన్న చెప్పిన పాఠాలకి నిన్న ఉదయం మొదటిగంటలో పరీక్ష పెట్టేశారు. ఇలాంటి ఒత్తిడికి నేను తట్టుకోలేను. నేను ఈ కాలేజీకి వెళ్ళను. నన్ను ప్రభుత్వ కాలేజీలో చేర్పించు. నేను ఏ కాలేజీలో చదివినా నాకు రావాల్సిన మార్కులూ, ర్యాంకులూ నాకొస్తాయి!"

"కుదరదు. లక్షరూపాయలు ముందుగానే తీసేసుకొన్నారు. నిన్ను కాలేజీ మార్పిస్తే ఆ లక్షా తిరిగి యివ్వరు. కాలేజీ పేరుప్రతిష్టలు నీకు తెలియనివి కావు. అధిక శాతం ఇంజనీరింగ్, మెడిసన్ సీట్లు దేశీయంగా ఈ కాలేజీకే లభిస్తున్నాయి. నేను ని భవిష్యత్ కోసం ఇంతశ్రమ పడుతోంటే నీకు చాలా నిర్లక్ష్యంగా ఉంది. ఒక్క రెండేళ్ళు కళ్ళు మూసుకొంటే చాలు, మెడిసిన్లో సీటు వచ్చేస్తుంది. నాకూ, అమ్మకీ బెంగ తీరిపోతుంది."

"రెండేళ్ళు కళ్ళుమూసుకొంటే, కళ్ళు తెరిచి నిద్రాపాడూ లేకుండా చదివేదెలా"

"వెధవ తర్కం చెప్పకు. నేనింక కాలేజీని మార్పించలేను. ఇష్టముంటే చదువు, లేకపోతే చదువు మానేసి అడ్డగాడిదలా ఊరంతా తిరుగు!" సోమరాజు విసురుగా తనగదిలోకి పోయి తలుపు ధడేల్ మని మూశాడు.

వంటగదిలో నిశ్శబ్దంగా పనిచేసుకొంటున్న భ్రమరాంబ ఆ తండ్రీ కొడుకుల వాగ్వాదం వింటోనే ఉంది. భర్త తన గదిలోకి వెళ్లిపోయాడని నిశ్చయించుకొన్న భ్రమరాంబ బయటకి వచ్చి కొడుకుతో, "ఏమిట్రా భద్రీ! నాన్నగారితో అనవసరంగా వాదులాడుతున్నావ్? ఆయన నీ మంచికోసమే కదా చెబ్తోంటు!" అని అనునయంగా మాట్లాడబోయింది.

"అమ్మా! మంథనా కాలేజీలో చదవడం నాకిష్టం లేదు. రుబ్బుడు మంత్రం తప్ప బోధనా యంత్రాంగంలో అంత సమర్థతలేదు. నేను అడిగిన రెండు ప్రశ్నలకి సమాధానం చెప్పక దాటవేసి పుస్తకంలోని 42,43 పేజీలు చదవమన్నారు. రెండేళ్ళు కాదుకదా, రెండు రోజులు కూడా ఈ కాలేజీలో చదవ మనస్కరించటల్లేడు. నువ్వైనా నాన్నతో చెప్పు."

"చెప్పడానికి నా వద్ద తగినంత కారణం ఉంటేకదా?"

"అవున్లే కారణం ఉన్నాధైర్యంగా చెప్పలేని భీరువులు మీరు?"

"ఏమిట్రా, ఏం మాట్లాడుతున్నావ్!"

"అక్క విషయంలో నువ్వు మీ అన్నగార్లకి, నాన్న తన అక్కగారికి ఏం చెప్పగలిగారని? నీపేర్న తాతయ్య పెళ్లి కానుకగా రెండేకరాలు రాయబోతే మావయ్యలిద్దరూ నానా హంగామా చేసి, ఆ ప్రయత్నాన్ని సంతకాలు చెయ్యక అడ్డుకొన్నారు. ఇటు అత్తయ్యకి వివాహం జరిగినప్పుడు నా పితామహుడుం గారు పిత్రార్జితమైన ఆస్తిలో నాలుగెకరాల భూమి రాసిస్తే, నాన్నసంతకాలు చెయ్యడమే కాకుండా, తన వాటాలో రెండు ఎకరాలు అమ్మి, వేలు ఖర్చు పెట్టి అత్తయ్య వివాహం జరిపించాడు. ఇప్పుడు అక్క విషయంలో మేనరికమైనా అయిదేసి లక్షలు కట్నం కావాలంటున్నారు వీళ్ళూ, వాళ్లూ కూడా! ఇటు నా మేనత్తకీ, అటు నా మేనమామలకి సంస్కారమనేది లేదు."

"యివన్నీ ఎవరు చెప్పారు?" భ్రమరాంబ కాస్త విస్తుపోతూ అడిగింది.

"నాకు చిన్నక్లాసులనుంచి పరీక్షల్లో నూటికి 95 శాతం మార్కులు ఊరికే రాలేదు. నేను పుస్తకాల్నే కాదు, నాయనమ్మ దగ్గర


SOMIREDDY LAW GROUP

Santosh Reddy Somi Reddy Esq.
Main 703-544-2200
Offices: Ashburn, VA | Silver Springs, MD |
Hyderabad, India • www.somireddylaw.com

డాబామీద కూర్చుని  మన కుటుంబాల చరిత్ర కూడా చదివానన్న సంగతి మీకు తెలియదు."

" ఈ సంగతులన్నీ నీ కెందుకు? ఆడపిల్ల అన్న తర్వాత కొంత రాజీపడకపోతే వివాహాలు జరగవు.

"కావొచ్చు. కానీ నాకు ఏ కాలేజీలోనైనా అడ్మిషన్ సులువుగా వస్తుందని తెలిసికూడా, నాన్న నాకు తెలియకుండా లక్షరూపాయలు ఆ కాలేజీవాళ్ళకి అర్పించుకోవడం నాకు నచ్చని పని. ఇది నా ఆత్మవిశ్వాసానికి చాలాపెద్ద దెబ్బ. ప్రభుత్వకాలేజీలను మనం విస్మరిస్తే, ప్రైవేటు కళాశాలలు తల్లిదండ్రుల్ని హడలెత్తించి విద్యతో వ్యాపారం చేస్తున్నారు. అమ్మా, నీకు తెలియాదేమో  కానీ ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న ఎందరో లెక్చరర్లు దొంగచాటుగా ఈ ప్రైవేటు కళాశాలల్లో పాఠాలు చెబుతున్నారు.  అటువంటి కాలేజీల్లో నాకు చదువుకోవడం ఇష్టం లేదు!"

"ఇప్పుడు యిష్టం లేదంటే ఎలారా?నా మెడలోని మూడు పేటల బంగారపు గొలుసు అమ్మేసి ఆ లక్షా కట్టారు. నువ్వు కాలేజీ మార్పించమంటే ఆ లక్షా బూడిదలో పోసిన పన్నీరే కదా?"

"మరి అలాంటిది రేపు నాకు మెడిసిన్లో సీటు వస్తే, ఏడాదికి పదిహేడు లక్షలు ఫీజు! అయిదుసంవత్సరాలు చదివితే ఈ కాలపు స్థాయిలో బోడి ఎం.బి.బి.ఎస్! ఆ సొమ్ములెక్కణ్ణుంచి తీసుకొస్తారట! అటుపైన మరో రెండు డిగ్రీలు సాధిస్తేకాని ఏ పేషెంటూ గడప తొక్కడు."

"పదిహేనెకరాల సాగుబడి ఉంది. నీ చదువుకీ, అక్కపెళ్ళికీ ఢోకాలేదు. సమయానికి వెంటనే చేతిలో సొమ్ములేక నా గొలుసు తీసుకొన్నారే తప్ప, నాకున్న బంగారానికీ లోటు లేదు. అందుచేత డబ్బు చింతతో ఈ కాలేజీలో చదువు మానకు!"

"సరే! ఈ సాయంత్రం నాన్న ఏదో పని మీద హైదరాబాద్ వెడ్తున్నాడు కదా? ఆయన అటు కదలగానే నాతో ఒకసారి కాలేజీకి రా!

ఆ సాయంత్రం యిద్దరూ మంథనా కాలేజీ ప్రాంగణంలో అడుగు పెట్టి, సైన్స్ బ్లాక్ వైపు నడిచారు. సరిగా అదే సమయానికి ఓ తరగతి గదిలోంచి విద్యార్థులు బయటకి రాసాగారు. వారిలో ఒకడు,     "ఒరేయ్ శ్రీనుగా! మధ్యాహ్నం క్లాసులెగ్గొట్టిన మన భద్రిరాజు బామ్మర్ది వచ్చాడ్రోయ్! కూడా మన అత్తమ్మని కూడా తీసుకు వచ్చినట్లుంది!"

ఓ పదిమంది గొల్లున నవ్వారు. విద్యార్థుల వెనక ఆఖరుగా నందబాల ఒక పుస్తకం పట్టుకొని వచ్చింది.

"ఏమిటమ్మా, ఇలా తమ్ముడితో కలిసి వచ్చావు? మధ్యాహ్నం తమ్ముడు క్లాసుకి డుమ్మాకొడితే ఎందుకో అనుకొన్నాను! సంగతేమిటి?"


భద్రిరాజు మౌనంగా క్లాసులోకి దారి తీశాడు. తల్లి, కూతుళ్ళు భద్రిరాజుని వెన్నంటి  ఆ తరగతి గదిలో ప్రవేశించారు. బయట నున్న విద్యార్థులోకాస్సేపు వరండాలో ఆగి వెళ్ళిపోయారు.

"విన్నావా అమ్మా! ఆ వెధవల కారు కూతలు? అక్క ఈ కాలేజీలో లెక్చరర్ ఉద్యోగం చేస్తూండడం కాదు కానీ, రెండు రోజుల్లో కాలేజీ వారందరికీ బామ్మరిదినైపోయాను! ఏ కాలేజీలో జేరినా అక్కమీద సహొద్యోగులనుంచి విద్యార్థుల వరకూ ఏవో రకమైన వ్యాఖ్యలు తప్పవు. అక్క అందం అటువంటిది మరి? నాన్న నన్ను రెండేళ్ళు కళ్ళుమూసుకొని ఈ కాలేజీ చదువు ముగించమంటున్నాడు. రెండేళ్ళు ఈ బామ్మరిది పిలుపులనెలా సహించగలను?అంతే కాదు నా దగ్గర అసభ్యంగా కూడా మాట్లాడుతున్నారు! తను ఈ ఉద్యోగం మానేయకూడదు. చెయ్యాలి. అయితే నేను మట్టుకు ఈ కాలేజీలో చదవడం ఇష్టం లేక, కాలేజీ మారడం కోసం గొడవపెడ్తున్నాను. ప్రత్యక్షంగా చూసావు కాబట్టి నాన్నకి చెప్పు!"

నందబాలా, భ్రమరాంబా నోట మాట రాక మౌనం దాల్చారు! అందమైన అక్కలు పనిజేస్తున్న కాలేజీలో తమ్ముళ్ళు చదువుకోకూడదు.

First TFAS Souvenir distributed to members in 1984






పిలుపు – అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2021 – మార్చ్ 6 వ తేదీ నాడు

# తెలుగు కమ్యూనిటీకోసం ఎన్నో కార్యక్రమాలు

## టిఫాస్ అధ్యక్షురాలు శ్రీదేవి జాగర్లమూడీ



**న్యూ**జెర్సీలోని తెలుగు కమ్యూనిటీకి తనవంతుగా సేవలందించడంలో ఎంతో సంతృప్తిగా ఉంటున్నట్లు తెలుగు కళాసమితి (టిఫాస్) అధ్యక్షురాలు శ్రీదేవి జాగర్లమూడి పేర్కొన్నారు. 2014-16లో ఆమె మొదటిసారిగా టిఫాస్ ట్రస్టీగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ఆమె కల్చరల్, ఈవెంట్స్ చైర్‌గా కూడా ఉంటూ టీఫాస్ కార్యక్రమాలను కో ఆర్డినేట్ చేశారు. టిఫాస్ 30వ వార్షికోత్సవ వేడుకలను ఆమె కూడా కీలకపాత్ర పోషించారు. 2016-18 సంవత్సరానికి మళ్ళీ ట్రస్టీగా ఎన్నికై, టిఫాస్‌కు సెక్రటరీగా పనిచేశారు. 2020-22 సంవత్సరంలో ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. జూన్ 1న ప్రెసిడెంట్‌గా బాధ్యతలను చేపట్టిన తరువాత కోవిడ్ 19 కారణంగా టిఫాస్ కార్యక్రమాలను పెద్దఎత్తున బహిరంగం చేయలేని పరిస్థితి వచ్చిందని, దాంతో వర్చువల్‌గా అన్నీ కార్యక్రమాలు చేయాల్సి వచ్చిందని చెప్పారు. కాలేజి కౌన్సెలింగ్ విత్ మెంటర్స్, పేరెంట్స్, స్టూడెంట్స్, హెచ్1 బి వీసాపై ఇమ్మిగ్రేషన్ సెమినార్, యోగా కార్యక్రమాలు, సురభి నాటక కళాకారుల సహాయం కోసం ఓ కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు ఆమె తెలిపారు. దీవాళి, సమ్మర్ ఫన్ ఈవెంట్స్‌లు చేశాము. మెంబర్‌షిప్‌లు పెంచడం ఇతర విషయాలపై దృష్టి పెడుతున్నట్లు ఆమె చెప్పారు. కోవిడ్ సమయంలో కమ్యూనిటీకోసం పలు సేవా కార్యక్రమాలను కూడా టిఫాస్ తరపున చేశారు. ఎంతోమందికి నిత్యావసర వస్తువుల పంపిణీ, ఫుడ్ డొనేషన్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు.



తెలుగు టైమ్స్‌తో ఆమె మాట్లాడుతూ, నేటి యువతరాన్ని మన కార్యక్రమాల్లో భాగస్వాములను చేసినప్పుడే మన సంస్కృతి సంప్రదాయలు పదిలంగా ఉంటాయన్నారు. మనకు ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులు ఉన్నారు. వారితో మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేసి వారి కళాప్రతిభను వెలికితీయాలన్నదే నా ఆశయం. అమెరికాలో ఇప్పుడు ఎన్నో సంఘాలు ఉన్నాయి. దాంతో పోటీ కూడా పెరిగింది. సోషల్ మీడియా కూడా పాపులర్ అయింది. దాంతో కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది.






## స్త్రీ మూర్తి

రఘువర్మ

సకలభూభారమ్ము నోర్చు భూదేవికైన
ఓర్పుగ ఓర్పు నేర్పు సహనమూర్తి!

సుకుమారమ్ములై నొప్పు కుసుమాలకైన
సొగసులరువిచ్చు సౌందర్యమూర్తి!

సొగసరుల వర్ణించు సరసకవులకైన
సృజనశక్తి నిచ్చు సుందరస్ఫూర్తి!

స్వచ్ఛమగు ప్రేమ ఏమిటో ప్రేమకైన,
ప్రేమతోదెల్పు ప్రేమమూర్తి, సమవర్తి !

సర్వజగజ్జనని జన్మనిచ్చు నీకైన నాకైన
సతతము మమతలొసగు మాతృమూర్తి!

---

## అమ్మా ఎక్కడున్నావు

రాంభక్త పద్మావతి

అమ్మా, ఎక్కడున్నావు
అసలు ఏమై పోయావు

దఫ్తర్లలో దవాఖానాలలో
దరఖాస్తుల మీద
బడిలో గుడిలో
సమస్త కాగితపు రెపరెపలపై
ప్రతి తెలుగు పెదవులపై
లిప్ స్టిక్ పూతలా
విదేశీ రంగు నాజూకులుపోతూ
నాట్యం చేస్తుంటే
నువ్వు ఏ మూలన కూర్చుని
కనుగుడ్ల నీరు తుడుచుకుంటున్నావు

నాగరికత పేరు మీద
కన్నతల్లిలాంటి నిన్నవతలకు తోసి
ఇంగ్లీష్ వనితను తెచ్చి
అందలమెక్కిస్తుంటే
ఎక్కడనుండి నిశ్శబ్దంగా చూస్తున్నావు

పసిమొగ్గల చిలుక పలుకులపై
పుట్టతేనెలాంటి
నీ తీయని రుచులేవీ?

ఎంత సేపు మమ్మీ డమ్మీ లాంటి
చప్పని శబ్దాలతో
విసిగిపోయామమ్మా

నేడు సభ్యతాసంస్కారాలంటే
దేశం మీద సవారీ చేసిన వాడు
నాటివెళ్ళిన కలుపుమొక్కను
పాదు చేసి పెంచి
దానికి పూసిన గులకరాళ్ళను
డబ్బాలో గలగలలాడించడమనే
అంటున్నారమ్మా

నీ కమ్మకమ్మని పరిమళం
వీరికి ఎలా తెలుస్తుందిలే
చిన్నారులకి
ఉగ్గుపట్టిన దగ్గర నుండే
సూదిమందులా
ఆ గరళాన్ని నరనరాల్లోనూ

పుట్టించిన వారే ఎక్కిస్తుంటే
నీ ఉనికే ప్రశ్నార్థకమౌతోందమ్మా

స్వచ్ఛమైన తేటనీటిలాంటి
నీ తెలుగుఅక్షరాల కొలనులో
ఒకమారు స్నానిస్తేనే గానీ
వీరికి నీ చక్కదనం తెలిసిరాదు

నీ లోతులలో మునిగి
నీ దగ్గరున్న
అపారమైన పదసంపదను
నిధినిక్షేపాలను తడిమి చూస్తేనే
వీరికి నీ గొప్పదనం గమనింపుకొస్తుంది

ఆ రోజు కోసం నేను నిరీక్షిస్తానమ్మా
అప్పటి వరకు
నిన్ను అమితంగా ప్రేమించే నేను
ఈ నాలుగు వాక్యాలతో
నిన్ను ఒకసారి మనసారా
కౌగిలించుకుంటాను
నీ బిడ్డనని చెప్పుకుని గర్వంగా
తలెగరేస్తాను


HONORING
Beautiful & Powerful Women
Leaders Across USA
PILUPU
Choose Connect Celebrate WOMEN
GUEST SPEAKERS
Women Presidents of Telugu Organizations
Sreedevi Jagarlamudi President (TFAS)
Geetha Korampally President (HTCA)
Jhansi Reddy President (WETA)
Pushyami Duvvuri Founder of Janayitri Foundation & Former President (Vaaradhi)
Sujatha Neelam President (TAFT)
Anitha Muthoju Founder & President Ujwala Foundation Inc
Saisudha Paladugu President (GWTCS)
Sudha Kondapu President (CATS)
Lakshmi Annapurna Paleti President (TANTEX)
Aparna Ayyalaraju President (TTA)
Lalitha Setty President (TAGDV)
Kavita Challa President (TDF)
Rama Kumari Vanama President (NYTTA)
Chandrika Nimmagadda President (GPTA)
Sush Upputuri President (APCO)
INTERNATIONAL WOMEN'S DAY
Saturday March 6th 2021 From 10:30 AM EST
LIVE ON www.facebook.com/piluputv
Event Coordinators
Avanthika Nakshathram
Vaidehi Pulavarthi
Suhasini Reddy
Sirisha Kolluru
SPONSORS
SOMIREDDY LAW GROUP
www.somireddylaw.com 703-544-2200

# సహ పంక్తి

## అనన్య

నేనొక చెంబుని. నిగనిగలాడే స్టెయిన్ లెస్ స్టీల్ చెంబుని. కొందరు ఆంగ్లానికి అలవాటు పడి నన్ను జగ్ అనో, మగ్ అనో, పిచ్చర్ అనో అనచ్చు గాక, నేను మాత్రం అచ్చమైన పదహారణాల తెలుగు చెంబుని.

నేనంటే కాలక్రమేణ స్టీల్ వాడిని అయ్యాను గానీ మా పూర్వీకులు వెండిలో తెల్లగా, రాగిలో ఎర్రగా మెరిసిపోయే వాళ్ళు. ఇంకా ముందు రోజుల్లో బంగారం లో పచ్చగా మెరిసే వాళ్ళని మా తాత చెబుతుంటే మౌనంగా వినే వాడిని గానీ అతిశయం అని మనసులో గొణుక్కునేవాడిని. తరువాతి రోజుల్లో మీ మనుషుల జనాభా పెరిగి మా అవసరం పెరగటం వల్ల, సగటు మధ్య తరగతి కుటుంబాలకు మేము అందుబాటు లోకి రావటం వల్ల, స్టెన్ లెస్ స్టీల్ లో స్థిరపడి పోయాం.

అసలు మా వంశంలో ముత్తాతల తరం నాటివాళ్ళను కమండలాలు అనేవారు. వాళ్ళని సన్యాసులు, ఋషి పుంగవులూ ఎక్కడకి వెళ్లినా వెంట తీసుకుపోతూ ఉండేవారు. పుణ్యనదుల్లో మునుగుతూ, వేదమంత్రోచ్చారణకూ, దైవనామస్మరణకూ అలవాటు పడ్డ నోళ్ళకు దాహార్తి తీరుస్తూ, పుణ్య జీవనం గడిపేవారు మా ముత్తాతలు.

మా తాతల తరం నాటికి వచ్చేసరికి సామాన్య కుటుంబాలన్నింటిలోనూ మావాళ్ళు భాగమైపోయారు. వంటా-వార్పూ, స్నానం-పానం అన్నింటిలోనూ మానవులకు సహకరిస్తూ ఉన్నంతలో ఆనందంగానే గడిపారు.

మా తండ్రుల తరంలో మా వంశ వైభవం కొంత కనుమరుగవ్వటం మొదలుపెట్టింది. పరదేశం నుంచి ప్లాస్టిక్ అనే కొత్త వంశం దిగుమతై వచ్చి, నెమ్మది నెమ్మదిగా మా స్థానాన్ని అక్రమంగా లాక్కోవటం మొదలు పెట్టారు. చేతి నిండా పని లేక, ఇక మా తండ్రులు వంటిళ్ళలో అటకల్లోనో, షామియానా కంపెనీల స్టోరేజ్ బాక్సుల్లోనో మగ్గుతూ, బూజు పట్టటం మొదలయ్యింది.

నా చిన్నతనంలో మా నాన్న వెంట నేనూ పెళ్లిళ్ళకూ, పేరంటాలకూ వెళ్ళేవాడిని. అప్పట్లో శుభాకార్యాల్లో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసేవారు. మామూలుగా ఇళ్ళలో పరదేశీ వారిని వాడుకుంటున్నా, శుభమా అని గుమ్మాలకు తోరణాలు కట్టినప్పుడు మాత్రం అద్దె కట్టైనా మమ్మల్ని తీసుకుపోయేవారు. మా యజమాని పనిమనిషికి జీతమిచ్చైనా మమ్మల్ని బయటకు తీయించి, బూజులు దులిపించి, సబీనా, పీతాంబరి, విమ్, ప్రిమ్, చింతపండు, కొబ్బరిపీచు ఏది కుదిరితే అది వాడి తళతళలాడేలా తోమించేసి బోర్లించేవారు. మీ మనుషులకు మామూలప్పుడు కన్నా పుట్టినరోజుకు కొత్తబట్టలు వేసుకుంటే మనసులో ఉన్న ఆనందం ముఖంలో తేజమై మెరిసినట్లు, మేమూ ఇలాంటి సందర్భాల్లో నిగనిగలాడిపోయేవాళ్ళం. దానికి కారణం తోమటం మాత్రమే కాదు. శుభకార్యాలకు వెళ్తున్నామనే ఆనందం.

నా మటుకు నాకు... సహపంక్తి భోజనాలంటే భలే ఇష్టం. ఒక వ్యక్తి అచ్చంగా నా డ్యూటీ తీసేసుకుంటాడు. ఒక పెద్ద డేగిశాలో నన్ను ముంచి నీళ్ళు తీసి, అందరి గ్లాసుల్లోనూ నీళ్ళు పోసుకుంటూ వెళ్ళటమే వాడి పని, పంక్తి లేచేవరకు. నా పుట్టుకలో గొప్పదనం ఏమిటో తెలుసా? భోజనానికి కూర్చున్న అతిథులు అన్నం, పులిహోర -బూరెల్లాంటి పిండివంటలు, పప్పులు, కూరలు, పచ్చళ్ళు... ఇలా దేనినైనా "వద్దు, ఇక చాలు" అని చేయి అడ్డు పెడతారు గానీ, మంచినీళ్ళని ఎవ్వరూ వద్దనరు. ఎన్నిసార్లు గ్లాసు ఖాళీ అయితే అన్నిసార్లూ నింపనిస్తారు. అందువల్ల నాకు చాలా గర్వంగా ఉంటుంది. నా రాకని ఎవ్వరూ నిరాకరించరు అని.

ఈ ఒక్క కారణమే కాదు. అలా అన్నిసార్లు పంక్తిలో పచార్లు చేసే నేను, ఎంచక్కా ఎన్ని కబుర్లు వింటానో! నాతో పాటు ఆ శుభకార్యానికి వచ్చే గిన్నెలు, గరిటెలు, గ్లాసులకు అందుకే నేనంటే అసూయ. పెద్ద పెద్ద వంట గిన్నెలేమో వంటశాలలోనే ఉండిపోతుంటాయి. బక్కెట్లు, బేసిన్లు, గరిటెలు కాస్త అటూ-ఇటూ తిరిగినా, అది కొన్నిసార్లే. పొయ్యి అయితే ఎప్పుడూ డిప్రెషన్ గానే మాట్లాడుతుంది, ఎప్పుడూ వేడివేడిగా ఉండటం దానికి చిరాకు పాపం. ఎక్కడ కాలుతుందో అని ఎవ్వరూ దాని దగ్గరకే వెళ్ళరు! దానికీ సరదాగా అందరి కబుర్లూ వినాలని ఉంటుంది కదా పాపం? గ్లాసులేమో మహా అయితే అటు పక్కన, ఇటు పక్కన కలిపినా ఇద్దరు ముగ్గురి కబుర్లే వినగలవు. అందుకే కార్యక్రమం అయిపోయి మళ్లీ షాపుకి వెళ్లిపోయాక నేను విన్న కబుర్లన్నీ మా వాళ్ళందరికీ చెప్తుంటాను. మరో శుభకార్యానికి వెళ్ళే వరకు మా కాలక్షేపం కూడా ఇదే!

పంక్తి భోజనాల్లో సంభాషణలను ఎంతో విచిత్రంగా ఉంటాయి. మొదట్లో నన్ను పట్టుకొనే ఆసామి గబగబా గ్లాసుల్లో నీళ్ళు పోసుకుంటూ వెళ్లిపోతుంటే ఏ సంభాషణా పూర్తిగా వినలేక, అన్నీ సగం సగమే విని, చాలా కన్ఫ్యూజ్ అయిపోయేవాడిని. కానీ కాలం గడిచేకొద్దీ, నాలుగు మాటలే విన్నా మొత్తం విషయం అర్థం చేసేసుకోవటం అనే కళ నాకు బాగా వంటబట్టింది.

చాలా కాలం తర్వాత ఈ పెళ్లిలో కలుసుకున్న స్నేహితులో బంధువులో పక్కపక్కన కూర్చుంటే, "మీ పెద్దాడెలా ఉన్నాడురా?", "రామం గాడు అప్పుడప్పుడూ ఫోన్ చేస్తూ ఉంటాడా?" అంటూ ఇక్కడ లేనివాళ్ళ యోగక్షేమాలు వాకబు చేసుకుంటూ ఉంటారు.

కొందరు గతంలో జరిగిన శుభకార్యాలకూ దీనికీ పోలిక చెప్తూ, వంటల రుచులనూ, అలంకరణనూ విశ్లేషించుకుంటారు.

మరికొందరు ఇతర అమ్మలక్కల చీరల, నగల అందచందాల గురించి చర్చించుకుంటారు. కుర్రాళ్ళు ఒక దగ్గర చేరితే, ఇక్కడకొచ్చిన అమ్మాయిల్లో ఎవరు ఎవరికి బాగా నప్పుతారో మాట్లాడేసుకుంటారు, ఆ ఆడపిల్లల తండ్రులంతా వీళ్ళ కాళ్ళు కడిగి కన్యధార పోయటానికి అక్కడే పక్కనెక్కడో పళ్ళేలు, చెంబులు పట్టుకు నుంచున్నట్టు!

వయసు మీదపడ్డవారు వాళ్ళ గుండెకు స్టెంట్లు ఎన్ని పడ్డాయో, మోకాళ్ళకు ఆపరేషన్ ఏ డాక్టర్ దగ్గర చేయించుకున్నారో, బీపీ శుగర్ అందరి నెత్తుల మీదా ఎలా తాండవం చేస్తున్నాయో మాట్లాడుకుంటూ పెదవి విరుస్తూ ఉంటారు. పెద్దమనుషులు చకచకా పెళ్ళి సంబంధాలు కలిపేసే ప్రయత్నం చేస్తుంటారు. చిన్నపిల్లలు అతిముఖ్యమైన ఆటల కార్యక్రమం మధ్యలో ఆపేసి, భోజనం చేయటానికి రమ్మని జబ్బ పుచ్చుకొచ్చి కుర్చీలో కూలేసిన తమ తల్లిదండ్రులపై ఉక్రోషపు చూపుల బాణాలు వేస్తూ, త్వరగా తినేస్తే పోయి ఆడుకోవచ్చని గబగబా అరకొరగా లాగిస్తూ ఉంటారు.

అప్పుడే కొత్తగా బంధువులైన యుక్త వయసు ఆడపిల్లలు వాళ్ళ హాబీలేమిటో, వాళ్ళ కాలేజీలో ఫంక్షన్లు ఎలా నిర్వహిస్తుంటారో, ఇలాంటి విశేషాలన్నీ చెప్పుకుంటారు. ఇద్దరు మగవాళ్ళు పక్కపక్కన చేరితే రాజకీయ వార్తలను స్పృశించకుండా ఉండరు. అది పొరపాటున అయిపోతే స్టాక్ మార్కెట్, క్రికెట్ మ్యాచులు షరా మామూలే.

సర్వీసులో ఉన్నవాళ్లైతే వాళ్ళ ప్రాజెక్టుల గురించి, బాసుల గురించి, కంపెనీల గురించి తిట్టుకుంటూ ఉంటారు. రిటైరైన ప్రభుత్వోద్యోగులైతే లైఫ్ సర్టిఫికేట్, పెన్షను గురించి వాకబు చేసుకుంటారు. పెద్ద ముత్తైదువలైతే నోములు, వ్రత విధానాల గురించి నేర్పుతూ, నేర్చుకుంటూ ఉంటారు. కొత్తగా పెళ్ళైన జంటలైతే... ఏమో, నాకెప్పుడూ సరిగ్గా వినిపించి చావదు. ఎంతసేపూ చెవులు కొరుక్కుంటూ ఉంటారు, కిసుక్కున నవ్వుకుంటూ ఉంటారు తప్ప అక్షరమైనా వినిపించనివ్వరు, వాళ్ళ దుంప దెగ!

ఇలా ఎన్ని కబుర్లో, ఎన్ని ఊసులో! ఒకోసారి శుభకార్యాలే కాక విషాద కార్యక్రమాలకు కూడా వెళ్ళాల్సి వస్తూ ఉంటుంది. విచిత్రం ఏమిటో, అలాంటి సందర్భాల్లో కూడా, పదిలో తొమ్మిది సార్లు... భోజనాలకు ముందు వరకు అందరూ కాస్త చింతిస్తూనే ఉన్నా, భోజనాలు మొదలయ్యాక మాత్రం ఇందాక చెప్పినట్టే ఉంటాయి కబుర్లన్నీ!

ఇదంతా ఒకప్పటి సందడి! హ్మ్... ఇప్పటి మాటేమిటంటారా? ఏం చెప్తాం? పంక్తి భోజనాలకు చోటుండకో, చోటున్నా టైముండకో, టైమున్నా ఆసక్తి ఉండకో గానీ, అన్ని కార్యక్రమాల్లోనూ బఫే భోజనాలే అవుతున్నాయి. దీనికీ మమ్మల్ని తీసుకువెళ్తారు. కానీ నుంచొని, ఒంగుని, పడుకొని, నడుస్తూ, పాకుతూ భోజనం చేసే అతిథులు నీళ్ళ గ్లాసులు ఎక్కడ ఒంపేసుకుంటారో అని, ఒక మూలకి ఒక టేబుల్ పరచి పారేసి దానిపై నీళ్ళ గ్లాసులు ఉంచుతున్నారు.

భోజనం చేస్తూ కబుర్లు చెప్పుకోవటం జరుగుతూనే ఉంది, కానీ అవి నాకు వినిపించట్లేదు. ఇక్కడిలా మూలకి నుంచుంటున్నాను కదా? నాకే కాదు, గిన్నెలు, గరిటెలది కూడా నా పరిస్థితే. పోనీ నా తోటివాళ్ళతో అయినా మాట్లాడదాం, ఆ మనుషులు ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించుకొని నవ్వుకుందామంటే, నేను నింపుతున్న గ్లాసులు మావాళ్ళు కాదు. ఆ పరదేశీ ప్లాస్టిక్ సరుకు. వాళ్ళకీ నాకూ మాటల్లేవు.

పోనీ కళ్ళతోనే చూసి తరిద్దామంటే, ఆ భాగ్యమూ ఆట్టే లేదాయె! ఈమధ్య పరిశుభ్రత అవగాహన బాగా పెరిగిపోయింది మీ మనుషుల్లో. చేత్తో చెంబుని డ్రమ్ములో ముంచి గ్లాసుల్లో పోయటమంటే జబ్బులను ప్రత్యక్షంగా వడ్డించటమేనట! అందుకని అతిథులందరికీ ఎవరికి వారికే ప్లాస్టిక్ సీసాలను ఏర్పాటు చేస్తున్నారు. చేతులను, డ్రమ్మును, గ్లాసులను శుభ్రంగా తోముకుంటే జబ్బులెందుకు వస్తాయి?

అసలు జబ్బు మాలో లేదు, మీ బుర్రల్లో ఉంది. ప్లాస్టిక్ సీసాల్లోంచి నీళ్ళు తాగితే జబ్బు రాదూ? ప్లాస్టిక్ కప్పుల్లో టీ, కాఫీలు. ప్లాస్టిక్ జిప్లాక్ బ్యాగుల్లో కిళ్లీలు. ప్లాస్టిక్ బౌల్స్ లో ఆవడలు, ఐస్క్రీమ్, గులాబ్ జాములు, హల్వా, పాయసం వడ్డించుకు తింటారు. ఇళ్ళల్లో కార్యక్రమాలు జరిగినప్పుడు వచ్చి చూస్తుంటాను కదా? అక్కడ కూడా ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలు, కంచాలు, గిన్నెలు. వాటిలో తినేవి, తాగేవి ఉంచుకొని రోజుల తరబడి అట్టే పెట్టి, వాటిలోనే వేడి చేసి, అలాగే నోట్లోకి, కడుపులోకి పంపిస్తే రోగాలు రావూ? ఏమిటో, మీ మూర్ఖత్వం! అయినా ఆఫ్టరాల్ స్టీలు చెంబుని. నేను చెప్తే వింటారా, నా పిచ్చి గానీ?

అయితే, కొంతమందిలో మార్పు వస్తున్న మాట నిజమేలే. టీవీల్లో, యూట్యూబుల్లో ఉపన్యాసాలు విని, వాట్సాపుల్లో వార్నింగ్ మెసేజులు చదివి, కొందరు నెమ్మదిగా ప్లాస్టిక్ వాడకం మానేస్తున్నారు. రాగి గిన్నెలు, గాజు సీసాలు, మట్టి పాత్రలు, బొగ్గుపొయ్యిలు, రోళ్ళు, రోకళ్ళు అంటూ కాలచక్రాన్ని వెనక్కి తిప్పుతున్నారు. అదే ఆశ మాకింకా. పాత రోజులు వస్తాయని, మాలాంటి లోహపాత్రలకు మరల గత వైభవం వస్తుందని, సహపంక్తి భోజనాలు సరికొత్త 'ఫ్యాషన్' అయ్యి తిరిగి వస్తాయని, మీ ఇంట జరిగే శుభకార్యాల్లో మేము పాలుపంచుకొని, మీవాళ్ళ విస్తర్లు నింపి, మీవాళ్ళందరి కబుర్లతో మా కడుపులు నింపుకుంటామని నా అభిలాష.

# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society



## తెలుగు కళాసమితి సభ్యులకు శ్రేయోభిలాషులకు

# శ్రీ రామ నవమి

# శుభాకాంక్షలు

From

## TFAS Executive Committee

# పచ్చని పందిరి

## ములుగు లక్ష్మీ మైథిలి

మా ఇంటి పక్కనే వెలసిన క్షీరద్రుమం
పెద్దలు వేసిన మర్రివిత్తనం ఇంతింతై
వటవృక్షమైంది..
ఆ తరువునీడలో నా బాల్యం చివురేసి.. చిందులేసింది..
నేస్తాలతో దాగుడు మూతలు..
అట్లతద్ది రోజున పండిన గోరింట చేతులతో ..ఊయలూగే చిట్టి చెల్లి
సయ్యాటలు..!

భూరుహం అరుగుపై
నానమ్మ చెప్పిన కథలు..
ఆ చెట్టు కింద రచ్చబండ పై
ఊరందరికీ తాతయ్య చెప్పిన
మరెన్నో కబుర్లు..
మండుటెండలో బాటసారులకు
చల్లని కల్పతరువు..!

ఆ తరువు కార్తీక మాసాన
వనభోజనానికి పందిరవుతుంది..
గలగలమను సవ్వడితో
ఊయలలోని పాపకు జోలపాడుతుంది..
కొడుకులు గెంటేసిన ముసలమ్మకు ఆకులతో విస్తరాకుల
జీవనోపాధి అవుతుంది
నీడనిచ్చే పందిరవుతుంది..!

మనకు ప్రాణవాయువునిచ్చే
మర్రిచెట్టు.. జాతీయ వృక్షమై
చరిత్రలో నిలిచిపోయింది..



COLDWELL BANKER
BINDU YALAMANCHILI ABR®, SRES®
CELL : (908) 240-3167
BinduNJhomes@gmail.com
www.binduNJhomes.com

# తరాల సమస్య
## ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి

రంగనాధం కోసం ఎదురు చూస్తున్నాడు రామారావు. వాళ్ళిద్దరూ పార్క్ ఫ్రెండ్స్. . వాళ్లిద్దరూ కాక మరో నలుగురు ఉన్నారు. అందరూ విశ్రాంత ఉద్యోగులే. సాయంత్రాలు కలుసుకుని కబురులే కాక కష్టసుఖాలూ కూడా కలబోసుకుంటారు. అందరిలో రామారావు అంటే అందరికీ గురి. అభిమానం.

మిగతా అయిదుగురూ వాదులాడుకున్నా , అతను కలిపించుకోడు. నచ్చకున్నా అడగనిదే చెప్పడు.కానీ ఎవరికి కష్ట మన్నా బాధ పడతాడూ, సహాయ పడ్తాడు. అందువల్ల అతనంటే అందరికీ ఇష్టం.

ఈ రోజు రామారావు రోజూ తొందరగా వచ్చే రంగనాధం కంటే త్వరగా వచ్చాడు. ఈ మధ్య రంగారావు అదోకలా ఉంటున్నాడు. ఇదివరకులా వాదనలూ, కబురులూ మానేసాడు. ముఖములో దిగులూ కూడా కనిపిస్తుంది. ఎవరికి కష్టమొచ్చినా తనకే వచ్చినట్లు బాధపడే రామారావు కి దిగులు అనిపించింది.

అక్కడికీ ఒకటి రెందు సార్లు అడిగాడు. అతను చెప్పలేదు. ఏమీ లెదని నవ్వేసాదు. ఈరోజూ ఎలా అయినా తెలిసికోవాలని త్వరగా వచ్చేసాడు. మిగ్రతావాళ్ళువచ్చె లోపల కారణం కనుక్కోవాలని అనుకున్నాడు.

రంగనాధం వచ్చాడు. ఈరోజు మీరు ముందు వచ్చారె". అన్నాడు, కొద్దిగా నవ్వుతూ. కానీ అందులో జీవం లేదు. రామారావుకి బాధ కలిగింది.

"ఈరోజు మీ దిగులుకి కారణం చెప్పాలి. ఏమీ లేదని, బాగున్నానని అనద్దు. మీరు బాగా లేరు చెప్పండి. నేను ఎవరికీ మీ సమస్య చెప్పను. చాతనైతే సాయం కూడా చెస్తా" అన్నాదు, ప్రేమగా .అతని గొంతులో ప్రేమకి కరిగి పోయాడు;

"చెబుతాను. మీకు కాకపోతే ఎవరికి చెబుతాను. ఎవరు మీ కంటే బాగా అర్థం చేసుకుంటారు? సమస్య కొత్తదేమీ కాదు. కానీ కొత్తదైనా పాతెదనా సమస్య సమస్యె కదా. అది కూడా మనవరకూ వస్తే ఇంకా పెద్ద సమస్య. మా అమ్మాయి ఒకతనిని ప్రేమించింది. అతని కిచ్చి చెయ్యకపోతే చచ్చిపోతానని, లేకుంటే అసలు పెళ్ళే వద్దని గొడవ చేస్తొంది. ,కానీ మా ఇంటి సంగతి తెలుసుగా. అమ్మకూడా నాదగ్గరె ఉంటుంది కదా. శాఖా బేధం కూడా ఇష్టాపడదు. మా ఆవిడా, ఆవిడా అంతే. నాకూ ఇష్టము లేదు. మా బంధువుల్లో ఎవరూ ప్రేమ పెళ్ళిళ్ళు లేవు. నాకూ చిన్నతనం గానే ఉంటుంది. అదే దిగులు." అన్నాడు.

"'మీ వాళ్ళూ కాదా"

"కాదు. అంతే కాదు. అసలు మా వాళ్ళలో కూడా శాఖా బేధం కూడా ఇష్టాపడరు. అన్నాడు. నిజమే. ఒకసారి పార్క్ ఫ్రెండ్స్ లో నె ఒకరు అడిగితే శాఖాంతరమని వద్దన్నాడు. అతనికి కోపము కూడా వచ్చింది. అయితే చుట్టాలలోనే ఎవరో అడిగితే కాదన్నామని, అతనికి కోపము వచ్చినా ఏమీ చెయ్యలేనని తనతో అన్నాడు. అందుకే ఇప్పుడు అందరూ ఎక్కిరిస్తారని భయపడూతూండవచ్చు.

"చదువు, ఉద్యోగం వగై రాలు...", ఆపాడు.

"అవీ అంతంత మాత్రమే కానీ సమస్య అదికాదు. కులాంతరం మా వాళ్ళు వప్పుకోరు"

"రంగనాధం, నీ వయస్సు ఎంత?" అడిగాడు.

"64. అమ్మయి లేటుగా పుట్టింది, తెలుసుగా"

"అంటే అమ్మకి 80 పైన, మీ ఆవిడకి దాదాపు అరవై వుండచ్చు కదా. ఇలా చెబుతున్నానని ఏమీ అనుకోకు. సరాసరి వయస్సు ప్రకారం ఒక పది పన్నెండేళ్ళు ఉంటామేమో మనం. మన ఇంత చిన్న జీవితం కొసం వాళ్ళని బాధ పెట్టటం, మనం బాధ పడటం అవసరమా? అన్నీ బాగుంటే ముఖ్యంగా అబ్బాయి మంచివాడయితే సరిపెట్టుకో. లేకుంటే పంతాలు ,పట్టింపులు, నిరాశా, దుఖ్ఖాల తొటే జీవితాలు ముగిసిపోతాయి. మీరు కాదంటే మీకు చెప్పకుండా చేసుకుంటే ఇంకెoత అవమానం, ఆలొచించు. తొందరపాటుతొ ఏ అఘాయిత్యమూ చేసుకుంటే ఇప్పుడు అనేవాళ్లూ అప్పుడూ అంటారు సరిపెట్టుకోవలిసిందని. అందుకే సమస్య నీది. నిర్ణయమూ నీదే కావాలి. బాగా అలొచించు.'"

"అయినా ఇది ఇప్పుడు నీ సమస్యే కాదు. చాలామంది సమస్య. తరాల అంతరాల సమస్య ప్రేమ వివాహాల సమస్య" అన్నాడు.

ఇంతలో మిగతా ఫ్రెండ్స్ రావడంతోటి మాటలు ఆపేశారు.

తరువాత నాలుగు రోజులు రంగనాధం పార్క్ కి రాలేదు. ఎమైందో వెళ్ళాలి అనుకున్నాడు. కానీ బాగుంటూందా అని ఆలోచి-స్తుంటే, అతనే ఇంటి కుచ్చాడు.

"మీరు చెప్పినట్లే ఆలొచిన్చాను సర్. మా వాళ్ళకి కూడా నచ్చ చెప్పాను. మీరన్నట్లూ, మన మిగిలిన చిన్న జీవితం కోసం వాళ్ళ ముప్పై, నలభై ఏళ్ళ జీవితం బాధ పెట్టడం ఎందుకు అనిపించింది. కానీ పెళ్లి మేము చెయ్యమన్నాము. వాళ్ళనే చేసుకోమన్నాము.

"అదేమిటీ మళ్ళీ" అన్నాడు.

"మరీ లొంగిపాయినట్లు ఉండ దుగా. ఎవరైనా అడిగినా మాకు తెలియకుండా చెసుకున్నారని చెప్పచ్చుగా" అని అన్నాడు.

"అది మరీ తప్పు. ఆడ పిల్ల కి పుట్టింటి అండదండలు లేకుంటే మరీ కష్టం. అందులో ప్రేమ పెళ్ళిళ్ళ లొ మరీ అవసరం. అడిగే వారు, ఆదుకునే వారు లేకుంటే అత్తింటి వారికి, భర్తకు కూడా లోకువే అవుతారు. నేను చేసిన తప్పు కూడా అదే. అందుకే చెబుతున్నా. నీ లాగే నేను సంఘం కోసం, బంధుమిత్రులకి భయపడి నా ఒక్కగానొక్క కూతురి ప్రేమ పెళ్ళీ ఒప్పుకోలేదు. పెళ్లి నేను చేయలేదు. అత్తింటి ఆరళ్లు భరించలేక, ఓదార్చి అక్కున చేర్చుకునేవారు లేక నా ఒక్కగానొక్క కూతురు చనిపోయింది. నేను చేసిన తప్పు ఎవరూ చేయకూడదనే నాకోరిక. ఇది నీ, నా సమస్య కాదు తరాల అంతరాల సమస్య. పిల్లలు, మనము సంయమనము పాటించక తప్పదు." అన్నాడు కన్నీరు కారుస్తూ రామారావు.

రంగనాధం నిర్ఘాంత పొయి చూస్తూ ఉండి పొయాడు.

# ఆశ

## శ్రీదేవి

ఆశల ఇంద్రధనస్సు...
రెక్కలు విచ్చుకుని
నా ముఖ మంతా పరచుకుని
వొళ్ళు విరుచుకుంటూ
తన రంగులను చిమ్మిన వేళ...

తన్మయత్వంలో ప్రేమ పరవశాన్ని
వశం చేసుకున్న నా అక్షి
పూర్వపు కెమెరాకు చిక్కిన ఒక నేత్రం లా
కాల చక్ర విశ్వ వీక్షణలో ఈ శార్వరితో కలసి
ఆకాశం అందాలను ఆరబోసి
పన్నీటి ఝల్లులను చిలకరిస్తూంది
కాలంతో బాటు పచ్చబొట్టు రంగులు మార్చి . . .
ఇంద్రధనస్సు రంగులతో పడుచు పిల్ల వొళ్ళంతా పరుచుకున్న వేళ....

శృంగార రాజ మన్మథుడు....
రే రాణి సుమాల బాణాలు పూని
కన్నెపిల్ల కలలలో సువాసనలు
నింపుతున్న వేళ...

వంగ పూవు చంద్ర కాంతల
సౌరభాలు సుకుమార వాయువు తనువులో
దాగి దాగి విస్తరిస్తున్న వేళ

ప్రియుని రాకకు స్వాగత గీతం ఆలపించగా...
ఈ రేయి కలల రెక్కలు...
ఆశల అమృతాన్ని వర్షిస్తుంటే...
రేపటి రోజుపై వసంతోత్సవం
జరుపుతున్న నమ్మకం
ప్రతి క్షణం మనదేననే ఆశ

ఆశల మల్లె పందిరిలో
తమకంతో విశ్రమిస్తూ....
రాత్రిపవళ్లు...శిశిర వసంతం
పొందులను చూడాలనే ఇచ్ఛే

ఏదో వెలితి....అసంతృప్తి...
సరదాల కుంచె తో అద్దినరంగులు....ఈనాడు

లేత వంగ, క్రింప్సన్ రంగు పువ్వుల జాతర తో ముచ్చట
గొలిపే అందాలను వీక్షిస్తున్నా...

అందానికి నిర్వచనాన్నిచెప్పలేక పోతున్నా
మూల రంగుల నుండి పుట్టి ..
తన వర్ణాన్ని మార్చుకుని
విస్తరిస్తున్న సంకర రంగుల అంతరాల
తాత్విక లోతుల్లో...సంచరిస్తున్నా

గొప్ప చిత్రానికి...అక్షర అభ్యంగనం చేసి
కవయిత్రి ని కావాలని కాదు గాని
సత్సాంగత్య గంధ పరిమళాల
అక్షర జ్ఞానంలో తడవాలనే తపన తప్ప!

అదే పూర్ణ తృప్తినిచ్చేఆశల ఇంద్రధనస్సువస్త్రం
నా ఆలోచనలకు అస్త్రం
నా గుండెకు సన్నాన శాలువా...అనుకున్నా..కానీ...
ఈ శార్వరి వెన్నును కాలం కరోనా తో నింపింది
ఎక్కడి ఆశలు...!

ఆశల గడియారం రెక్కల.. కలల కంటిని మూసేసాయే...
ముఖం లో వికారాలు...
కానీ గడియారం రెండు పదులను
సూచిస్తూ...జ్ఞానిలా
వెరపేల? వగపేల..
ఇక రాబోయే కాలం

మీ కలలకు సాకారం అంటున్నది
చిత్రంలోని ఊదా రంగు నిష్పక్ష నిదానం.. తీక్షణ శక్తి సింధూరం...
హుందా ..ఆడంబర దర్పం
శక్తి..జ్ఞాన...ఆరాధన ల ఆలంబం
రేపటి జీవితాన్ని చిగురించే బిగి కౌగిలి..

నా పెదాలపై సింధూరం
రాబోయే జీవన పౌర్ణముల సంకేతం
కొత్త ఉషస్సులకు మేల్కొలుపు
రాబోయే విఘ్నాలను లయం చేసే దీపావళికి ఆహ్వానం
దీపావళి నింపేనుఆశా చమురును..






త్రిమూర్తి దినోత్సవ కార్యక్రమం

# మనకెందుకులెద్దూ

**అప్పరాజు నాగజ్యోతి**

సిటీబస్సులో  కిటికీ ప్రక్కన సీటులో కూర్చున్నాక, బ్యాగునుండి నోటు బుక్కుని బైటకి తీసి, ముఖ్యమైన పాయింట్లని శ్రద్ధగా పునఃశ్చరణ చేసుకోసాగాను. ఈరోజే ఆఖరి పరీక్ష. ఈ ఒక్కటీ బాగా రాసానంటే డిస్టింక్షన్ గ్యారెంటీ.

సగం సీట్లు నిండగానే, బస్సు బయల్దేరింది. దాదాపు నలభై నిముషాల తర్వాత, కాలేజీ స్టాప్ దగ్గరపడుతుంటే, పుస్తకం మూసేసి బ్యాగులో పెట్టేసాను.

సీటునుండి లేచి నిలబడగానే, రెండు సీట్ల అవతల రాడ్ పట్టుకుని నిలబడ్డ మా కాలేజీబ్యూటీ, మనీష నడుంపై సుతారంగా గిల్లేసి, ఏమీ ఎరగనట్లుగా చటుక్కున ప్రక్కకి జరిగిన మా సీనియర్ నిరంజన్ ని చూసి విస్తుపోయాను. జనంతో కిక్కిరిసిన బస్సులో ఏం చేసినా ఎవరూ పట్టించుకోరన్న ధీమాతోనే ఇటువంటి నీచమైన పనికి తెగించినట్టున్నాడు.

కోపంగా వెనక్కి తిరిగిన మనీషకి, వెనకే నిలబడ్డ తేజస్వి కనిపించడంతో, "యు ఇడియట్, నా ఒంటిపై చేయి వేసేందుకు నీకెంత ధైర్యంరా? క్లాసుటాపర్ వి అయినంత మాత్రాన ఏం చేసినా ఊరుకుంటారనుకుంటున్నావా రాస్కెల్!" అంటూ అతని చెంప చెళ్ళుమనిపించింది.

హఠాత్తుగా జరిగిన సంఘటనకి షాకయిన తేజస్వి కొద్ది క్షణాలకి గానీ తేరుకోలేకపోయాడు. అవమానభారంతో మొహం ఎర్రబడింది.

"మనీషా నువ్వు పొరబడ్డావు. నిన్ను అల్లరి పెట్టింది నిరంజన్. కావాలంటే అనూషని అడుగు, తను కూడా చూసింది" అంటూ సపోర్ట్ కోసం నావేపు చూసాడు తేజస్వి.

అయితే, కళ్ళెదుట జరుగుతున్న ఈ గొడవకి నా ఒళ్ళంతా అప్పటికే విపరీతంగా చెమటలు పట్టేసాయి. అసలే పరీక్షల టెన్షన్లో వున్నానేమో, భయంతో లోపలనుండి ఒణుకొచ్చేస్తోంది. నోటినుండి మాట పెగలడం లేదు.

నా నుండి ఎలాంటి రెస్పాన్స్ రాకపోవడంతో, తేజస్వి మాటలని మనీషతో సహా బస్సులో వున్న ఎవ్వరూ నమ్మలేదు.

అతనెంత మొత్తుకుంటున్నా పట్టించుకోకుండా, ప్రయాణికులంతా కలిసి అతన్ని చితకబాదేయడమే కాకుండా బస్సునాపించి, అతన్ని విసురుగా క్రిందకి తోసేసారు.

బట్టలకంటిన దుమ్ముని దులుపుకుంటూ లేచి నిలబడ్డ తేజస్వి, బస్సు కిటికీగుండా నాకేసి చూసిన చూపులని తట్టుకోలేక, తలని బాగా క్రిందకి వంచేసుకున్నాను.

★★★

పరీక్షహాల్లో, సీరియస్ గా జవాబులు రాస్తుండగా, హఠాత్తుగా, ప్రక్కనే బూట్ల శబ్దమవడంతో తలెత్తాను.

నా జవాబుపత్రాన్ని విసురుగా లాగేసుకుంటూ "మిమ్మల్ని డిబార్ చేస్తున్నాను" అన్న స్క్వాడ్ మాటలకి కొయ్యబారిపోయాను.

"సార్, నేను ఏ తప్పూ చేయలేదు. నన్నెందుకు శిక్షిస్తున్నారు" అన్న నా మాటలకి "పరీక్షలో కాపీ కొడుతున్నందుకు" అంటూ, క్రిందకి వంగి నా బెంచీ ప్రక్కన పడి వున్న స్లిప్ ని తీసి చూపించాడు, స్క్వాడ్.

అంతదాకా ఆ స్లిప్ వేపే నా దృష్టి పోలేదు.

"సార్, ప్లీజ్, నా మాట నమ్మండి. అది నాది కాదు. నేను మెరిట్ స్టూడెంట్ని. పరీక్షలో కాపీ చేసి వ్రాయవలసిన అగత్యం నాకు లేదు. ఈ విషయం ఇక్కడ ఎవ్వరిని అడిగినా చెబుతారు, ప్లీజ్" అని ప్రాధేయ పడుతూ క్లాసంతా కలియచూసాను.

అయితే, పరీక్ష వ్రాస్తున్న వాళ్ళల్లో ఏఒక్కరూ తలెత్తి మావేపు చూడడంలేదు.

జరుగుతున్నదాంతో ఏ సంబంధమూ లేనట్టుగా, అంతా నిశ్శబ్దంగా పరీక్ష వ్రాసుకుంటుండడం చూసాక నా కళ్ళనుండి నీళ్ళు ఉబికివచ్చాయి.

"చూడమ్మా, కాపీ కొడుతూ పట్టుబడ్డ ప్రతీఒక్కరూ చెప్పే మాటలే యివి. చేసిన తప్పుకి తోడు ఏడుపు కూడానూ " హేళనగా అనేసి గదినుండి స్క్వాడ్ వెళ్లిపోతుండగా, వేగంగా అతని ముందుకి వచ్చి నిలబడ్డాడు తేజస్వి.

"సార్, ఆ అమ్మాయి చెబుతున్నది అక్షరాలా నిజం. ఆ స్లిప్ ఆమెది కాదు. ఆమె వెనకే కూర్చున్న అబ్బాయి కాపీ కొడుతూ, మీరు వస్తున్నారన్న హడావిడిలో విసిరేయగా అది వచ్చి ఆమె ప్రక్కన పడడాన్ని నేను స్వయంగా నాకళ్ళతో చూసాను. ఇందులో ఆ అమ్మాయి తప్పు ఏమీ లేదు, దయచేసి ఆ అమ్మాయిని వదిలేయండి, ప్లీజ్ "

తేజస్వి మాటలకి పోతున్న ప్రాణాలు లేచిరాగా, అతనివేపు కృతజ్ఞతగా చూసాను.

"పిల్లికి ఎలక సాక్ష్యం అన్నట్టు ఆ అమ్మాయికి నీ వత్తాసా? అయినా అసలు నీ మాటని నేనెందుకు నమ్మాలి, చెప్పు?"

కళ్ళెర్ర చేస్తూ తేజస్విని గద్దించాడు స్క్వాడ్.

"సార్, మీరు ఆ అబ్బాయిని సోదా చేసినా, అతని జవాబుపత్రాన్ని మీచేతిలో వున్న స్లిప్‌తో పోల్చి చూసినా నేను చెప్పేది నిజమో కాదో మీకే తెలిసిపోతుంది"

తేజస్వి మాటలకి ఒక్క క్షణం ఆలోచించాడు స్క్వాడ్. ఎదుటి వ్యక్తి నిజం చెబుతున్నాడో, అబద్ధమే ఆడుతున్నాడో ఇన్నేళ్ళ అనుభవంలో అతను సులభంగా తెలుసుకోగలడు. వెంటనే నా జవాబుపత్రాన్నీ, నా వెనకనున్న అబ్బాయి జవాబుపత్రాన్నీ, తన చేతిలోని స్లిప్‌తో పోల్చిచూసుకున్నాక తేజస్వి చెప్పింది నిజమేనని తేల్చుకుని, నా జవాబుపత్రాన్ని నా చేతిలో పెట్టి తేజస్వి భుజం తట్టి వెళ్ళిపోయాడు స్క్వాడ్.

పరీక్షవ్రాసి హాలునుండి బయటకి రాగానే తేజస్విని కలిసాను.

"చాలా థాంక్స్ తేజస్వీ. ఈ రోజు మీరుగానీ సాయం చేసి ఉండకపోతే, నా కెరీర్ పై మచ్చ పడిపోయేది. మీ మేలు నేనెన్నటికీ మరిచిపోలేను" అంటూ నేను కృతజ్ఞతలు చెబుతుంటే", నిజాన్ని ఉన్నదున్నట్లుగా చెప్పడం తప్పిస్తే, నేను ప్రత్యేకంగా చేసిందేమీ లేదు

అనూషా" అనేసి వెళ్ళిపోతున్న తేజస్వివేపు అలాగే చూస్తుండిపోయాను.

అతని మాటలకి నాలో అంతర్మథనం మొదలైంది.

★★★

బస్సు దొరికి ఇంటికి చేరుకునేటప్పటికి రాత్రి ఏడుగంటలు దాటింది.

ఇంటిబైట వరండాలో కూర్చుని మాధవరావు అంకుల్ తో బాతాఖానీ మాట్లాడుతున్నాడు నాన్న.

"ఏమ్మా, ఇంతాలాస్యం అయిందేమిటి? ఈ రోజు చివరిపరీక్ష కదూ. బాగా వ్రాసావా?" అన్న నాన్న మాటలకి "బాగానే వ్రాసాను నాన్నా" అని చెప్పేసి బ్యాగుని అల్మారాలో పెట్టాక, నేరుగా బాత్రూంకి వెళ్లి మొహం కడుక్కుని వచ్చి సోఫాలో కూర్చున్నాను.

మనసంతా అస్థిమితంగా వుంది.

పరీక్షలయిపోయాయన్న సంతోషం మొత్తం ఎగ్జామినేషన్ హాల్లో జరిగిన సంఘటనతో తుడిచిపెట్టుకుపోయింది. త్రుటిలో తప్పిన ప్రమాదాన్ని తలుచుకుంటే ఏదో గుబులుగా అనిపించింది.

వరండాలోనుండి నాన్న మాటలు వినిపిస్తున్నాయి.

"మాట అవసరమైన చోట మౌనం వహించడమన్నది ముమ్మాటికీ తప్పే కదరా మాధవా ! కళ్ళెదుట ఎన్ని అవకతవకలు జరుగుతున్నా మనకెందుకులెద్దూ అనుకుంటూ, అంతా ప్రక్కకి తప్పుకోవడంవలన, తెలీకుండానే సమాజానికి ఎంతో చెడు జరుగుతోంది. అత్యున్నతమైన పదవిలో వున్న వ్యక్తులతో సహా, ప్రతీఒక్కరూ తమకి తెలిసిన నిజాలని నిర్భయంగా బైటకి వెల్లడిచేసేందుకు బదులుగా మౌనాన్నే ఆశ్రయి-స్తుండడం వలన కఠోరసత్యాలెన్నో మరుగున వుండి పోతున్నాయి, అబద్ధాలేమో రాజ్యాలేలుతున్నాయి."

"నిజమేరా సత్యమూర్తీ. రెండువర్గాలు మధ్యన గొడవ జరుగు-తుంటే, ధర్మం ఏ పక్షాన వుందో తెలిసీ మనకెందుకులెద్దూ అనుకుని మౌనంగా వుండిపోవడమన్నది, తప్పు చేసిన వాడి పక్షాన చేరి అధర్మా-నికి కొమ్ముకాయడంతో సమానమే ! కాకపోతే, ఇప్పుడిప్పుడే ఈ విషయంలో మన సమాజంలో కొద్దికొద్దిగా మార్పు వస్తోందిలే. అన్యాయాలని ఖండిస్తూ జనం రోడ్లపైకి వచ్చి ప్రొటెస్ట్ చేయడం, సోషల్ మీడియా ద్వారా చైతన్యం కలిగించడంలాంటివి చేస్తున్నారుగా"

వాళ్ళ మాటలు వింటుంటే, సత్యానికీ, అసత్యానికీ మధ్యన వున్న సన్నటిదారానికి ఎటువేపున వుంటే ఏం జరుగుతుందోనని బాల్యంలో నేను భయపడ్డ సందర్భాలన్నీ ఒక్కసారిగా నా కళ్ళెదుట నిలబడ్డాయి.

★★★

"రాజ్యం, నా పర్సులో అయిదొందలనోటు వుండాలి. నువ్వుగానీ తీసావా"

ఆఫీస్‌కి తయారవుతూ, పడగ్గదిలోనుండే పెద్దకంఠంతో అడిగాడు సత్యమూర్తి.

"అమ్మ ఇంట్లో లేదు. గుడికెళ్ళింది నాన్నా" అంటూ రితిక చెబుతుండగా "నిన్నరాత్రి నీ పర్సులో నుండి అమ్మ డబ్బులు తీస్తుండగా నేను చూసాను నాన్న" అంటూ హాల్లోని సోఫాలో కూర్చుని హోంవర్క్ చేసుకుంటున్న ఏడేళ్ళ అనూష చెప్పింది.

ఈ సంభాషణంతా అప్పుడే గుడి నుండి తిరిగొచ్చి ఇంట్లో అడుగు పెడుతున్న రాజ్యలక్ష్మి చెవిలో పడింది.

"అసలే నెలాఖరురోజులు. డబ్బులకి కటకటగా వుంది. ఇలాంటి సమయంలో హఠాత్తుగా అయిదొందలరూపాయల అవసరం ఏం వచ్చింది రాజ్యం?" అంటూ భార్యని గద్దించాడు సత్యమూర్తి.

భార్యకున్న సినిమాల పిచ్చి, చీరలపిచ్చి, నగలపై వ్యామోహం అన్నీ కూడా అతనికి బాగా తెలుసు కాబట్టి, ఇంటిఅవసరాలని గమనిస్తూ మితంగా ఖర్చు చేస్తుండమని ఆమెని అడపాదడపా హెచ్చరిస్తుంటాడు సత్యమూర్తి. అయితే అవేవీ ఖాతరు చేయదామె. ఈ ఒక్కవిషయంలోనే భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుంటాయి.

భర్త అడిగినదానికి సమాధానం చెప్పకుండా తలొంచుకుని మౌనంగా వంటింట్లోకి వెళ్ళిపోయిన రాజ్యలక్ష్మి, అతను ఆఫీస్‌కి వెళ్ళేదాకా ఆగి, ఆ తర్వాత అనూష రెండుచెంపలూ వాయించింది.

"మీ నాన్న జేబులో నుండి నేను నాలుగు డబ్బులు తీసానే అనుకో, పేద్దసత్యహరిశ్చంద్రురాల్లా నువ్వావిషయం నోరు తెరిచి చెప్పాలటే ? నీకంటే పెద్దది, నీ అక్కా చూసిందిగా ! అయినా అది నోరు విప్పిందా? మనకెందుకులెద్దూ అనుకుని ప్రక్కకి తప్పుకోక అన్నింట్లోనూ ఎందుకే వేలుపెట్టడం" అంటూ ఆమెకి తలవాచేలా చీవాట్లు పెట్టింది.

★★★

"రాజ్యం, రేపుదయానే మా పిన్నీబాబాయిలు ఊరునుండీ ఇక్కడి-కొస్తున్నారు. కోర్టులో ఏదో పనుందట. అది చూసుకుని రెండురోజుల్లో తిరిగి ప్రయాణమవుతారట."

ఆఫీస్ నుండి ఇంటికి వస్తూనే భార్యతో చెప్పాడు సత్యమూర్తి.

"అయ్యో, ఇంట్లో సరుకులు నిండుకున్నాయండీ. ఇప్పుడే కొట్టుకి వెళ్లి తీసుకొస్తాను. అదే చేత్తో కూరగాయలు కూడా తెచ్చుకుంటాను. ఒక వంద రూపాయలివ్వండి" అంటూ భర్త ఇచ్చిన డబ్బులు తీసుకుని అనూషని వెంటబెట్టుకుని పచారీకొట్టుకి వెళ్ళింది రాజ్యలక్ష్మి.

చుట్టుప్రక్కల రెండు కిలోమీటర్ల దూరంలో మరే పచారీకొట్టు లేకపోవడంవల్లనూ, అవి పండగకి ముందురోజులవడంతోనూ ఆ వేళ కొట్టులో జనం కిక్కిరిసి వున్నారు. ఎనభైరూపాయలకి సరిపడా సరు-కులనీ, కూరలనీ కొన్నాక కొట్టు యజమాని చేతికి వందరూపాయల నోటు ఇచ్చింది రాజ్యలక్ష్మి.

అప్పటికే కొనుక్కున్న సరుకులకి నలుగురైదుగురు కస్టమర్లు వెంటవెంటనే డబ్బులని ఇవ్వడంతో, రాజ్యలక్ష్మి యిచ్చిన వందనోటుని అయిదువందలనోటుగా పొరపడ్డాడు కొట్టుయజమాని.

సరుకులకిపోను మిగిలిన చిల్లర నాలుగొందల ఇరవై రూపాయ- లతను రాజ్యలక్ష్మి చేతిలో పెట్టబోతుంటే, అది గమనించిన అనూష "అయ్యో అంకుల్, మీరు అమ్మకి ఎక్కువ డబ్బులిచ్చేస్తున్నారు. మా అమ్మ యిచ్చింది వందనోటే" అంది .

ఆ మాటలకి కంగారుపడ్డ కొట్టుయజమాని, గబగబా గల్లా పెట్టిలో డబ్బులని లెక్క చూసుకుని "అయ్యో, హడావిడిలో పొరపడ్డాను. చాలా థాంక్స్ పాపా" అంటూ ఇరవైరూపాయలని రాజ్యలక్ష్మికిస్తూ, అనూష చేతిలో ఒక చాక్లెట్ ని పెట్టాడు.

చాక్లెట్ని నోట్లో వేసుకుని సంతోషంగా చప్పరిస్తూ, అమ్మతోపాటు యింటికి బయల్దేరిన అనూషకి దారిపొడుగుతా తల్లి ఎందుకు ధుమధుమలాడుతోందో అర్థం కాలేదు.

"జెష్టదానా, చేతిదాకా వచ్చిన లక్ష్మీదేవికి మోకాలడ్డం పెట్టావు కదే. నా అదృష్టంకొద్దీ, కొట్టువాడేదో ఓ నాలుగు వందల రూపాయలు ఎక్కువిస్తే నీ సొమ్మేంపోయిందని మధ్యలో కలగచేసుకున్నావు? అసలు నిన్ను కాదు, నీలాంటి శనిగొట్టుదాన్ని తోడు తీసుకువెళ్ళినందుకు నన్ను నేను చెప్పుతో కొట్టుకోవాలి. ' మనకెందుకులెద్దూ 'అనుకుని గమ్మునుండక ' తగుదునమ్మా ' అంటూ ప్రతీదాంట్లో జోక్యం చేసుకుంటావు"

నోరునొప్పి పుట్టేదాకా కూతురికి ఒక్కతీరాన శాపనార్థాలు పెట్టిన రాజ్యలక్ష్మి, ఇంకా కోపం తీరక కూతురి నెత్తిమీద రెండు మొట్టికాయలు వేసింది.

ఆ రాత్రి..

"రాజ్యం, నా జేబులో చిల్లర బొత్తిగా లేదు. నీకిచ్చిన వందలో చిల్లర ఏదైనా మిగిలుంటే ఇలా తెచ్చివ్వు" అన్న సత్యమూర్తితో "భలేవారే, ధరలు ఆకాశాన్నంటుతుంటే వందరూపాయలకి సరుకులు రావడమే గగనం, అలాంటిది ఇంకా చిల్లర మిగలడం కూడానా" మెటికలు విరుస్తూ చెబుతున్న తల్లి మాటలకి అనూష నోరు మెదపలేదు.

★★★

రెండురోజులనంతరం.....

క్లాసు రూమ్ లో అనూష ప్రక్కబెంచీలో కూర్చున్న అర్జున్ కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరుగుతున్నాయి. వాళ్ళ మామయ్య లండన్ నుండి తెచ్చాడని నిన్నంతా క్లాస్‌లో అందరికీ గొప్పగా చూపించుకున్న కంపాస్ బాక్స్ కాస్తా ఈవేళ మాయమైంది.

"చూడండి పిల్లలూ, కంపాస్‌బబాక్స్ ఎవరైతే దొంగతనం చేశారో, వాళ్ళు తమ తప్పుని ఒప్పుకుని ఇప్పుడే అర్జున్‌కిచ్చేస్తే ఏ పనిష్ మెంటూ ఇవ్వను. లేకపోతే మాత్రం హెడ్‌మాస్టర్‌ని క్లాసుకి పిలిపిస్తాను"

క్లాస్‌టీచర్ శోభారాణి పిల్లలందరినీ ఉద్దేశించి గట్టిగా చెప్పింది. పది నిముషాలైనా, ఆ కంపాస్ బాక్స్ ని తీసింది తామేనంటూ ఏ ఒక్కరూ ముందుకి రాలేదు.

అదంతా చూస్తున్న అనూషకి మనసులో ఒక విధమైన బెరుకుగా వుంది. ఎందుకంటే, నిన్నటి రోజున క్లాసులో జరిగిన దొంగతనానికి ఆమే ప్రత్యక్ష్యసాక్షి.

నిన్న చివరిపీరియడ్ టీచర్ సెలవులో ఉండడం వలన క్లాసులో అందరూ ఆటలమైదానానికి వెళ్ళారు. ఆటల్లో కాలికి దెబ్బతగలడంతో వెనక్కి వచ్చేసింది అనూష. అయితే, ఆమెకంటే ముందే వచ్చేసిన రాజేష్, పిల్లిలా, అడుగులో అడుగేసుకుంటూ అర్జున్ బెంచీని చేరుకుని మెల్లిగా అతని బ్యాగునుండి కంపాస్ బాక్స్‌ని తీసి తన బ్యాగులో పెట్టుకోవడాన్ని, అప్పుడే క్లాసురూమ్ లోకి అడుగుపెడుతున్న అనూష స్పష్టంగా చూసింది.

ఇప్పుడు ఆ విషయాన్ని టీచరుకి చెప్పేద్దామనుకుంటున్న తరుణంలో " మనకెందుకులెద్దూ అనుకుని ప్రక్కకి తప్పుకోక అన్నింట్లో కాళ్ళువేళ్ళు దూరుస్తావెందుకే మొద్దుదానా " అంటూ రోజూ ఇంట్లో తల్లి వేసే అక్షింతలు అనూష చెవుల్లో కోటిస్వరాలతో గింగురుమన్నాయి.

అంతే, ఒళ్ళంతా ఒణుకురాగా, భయంతో అనూషకి నోరుపెగల్లేదు.

"మనకెందుకులెద్దూ, అసలే ఆ రాజేష్ పెద్ద పేచీకోరు. అందరితో గొడవలు పడుతుంటాడు." అనుకుని ఆగిపోయింది.

ఆతర్వాత, కళ్ళెదుట ఏం జరుగుతున్నా, నోరు మెదపకుండా మౌనంగా ఉండిపోవడమన్నది క్రమక్రమంగా ఆమెకి అలవాటైపోయింది.

★★★

"అనూ, పరీక్షలైపోయాయిగా, ఇకనైనా నాకు పనిలో కాసింత సాయం చేస్తుండు" అమ్మ మాటలకి చేదుజ్ఞాపకాలనుండి బైటపడి "అలాగేలేమ్మా. ఈ ఒక్కరోజూ నన్ను కాస్త రెస్ట్ తీసుకోనీ, ప్లీజ్" అనేసి బెడ్రూం లోకి వచ్చేసాను.

ఎంత ప్రయత్నించినా, ఉదయం సిటీబస్సులో తేజస్వికి జరిగిన అవమానం, క్రిందపడ్డ అతను లేచి నిలబడుతూ నావేపు సూటిగా చూసిన చూపు, నా మనసునుండి చెరిగిపోవడంలేదు. తీవ్రమైన అపరాధభావం నన్ను పట్టికుదిపేస్తోంది.

నిజమే, ప్రతీ చిన్నదానికీ మనకెందుకులెద్దూ అనుకుంటూపోతే కొన్నాళ్ళకి సత్యాలన్నీ సమాధులై పోయి, మనుష్యులంతా కూడా అబద్ధాలకోటలోనే జీవితాలని గడిపేయవలసివస్తుంది.

నాదాకా వస్తేగానీ ఈ విషయం నా చిన్నిబుర్రలోకి ఎక్కలేదు.

"జరిగిన ఆలస్యం ఎలాగూ జరిగిపోయింది, ఇకనైనా మేల్కొని, నా ప్రయత్నంగా నేను ఈ సత్యం వధకి ఇంతటితో ఫుల్ స్టాప్ పెట్టేయవలసిందే" అని మనసులో గట్టిగా నిశ్చయించుకున్నాకగానీ ప్రశాంతంగా నిద్రపోలేకపోయాను.

★★★

ఉదయం కాలేజీకి వెళ్ళగానే, మనీషని కలిసి, నిన్నటిరోజున బస్సులో తప్పుగా ప్రవర్తించింది నిరంజన్ అని ఆమెకి తెలియచేసి, దగ్గరుండి ఆమెచేత తేజస్వికి క్షమాపణలు చెప్పించాకగానీ నా మనసుకి శాంతి చిక్కలేదు.

"ఉన్నట్టుండి మీలో ఈ అకాలమార్పు ఏమిటి అనూషగారూ? మీలోని ఈ ధైర్యసాహసాలకి ఎందుకని ఇంతకాలమూ ముసుగేసేసారు?" నవ్వుతూ అడిగాడు తేజస్వి.

"నేనెరిగిన సత్యాన్ని నాలోనే అదిమేయకుండా, గొంతెత్తి నలుగురికీ వెల్లడించడంలోని ఆనందాన్నిఇప్పుడిప్పుడే ఆస్వాదిస్తున్నాను తేజస్విగారూ ! అంతా మీ చలవే. ఈ విషయంలో మీరే నాకు గురువూ, ఆదర్శమూను. ఇకనుండీ మీ బాటే నా బాట"

నా మాటల్లో ధ్వనిస్తున్న ఆత్మవిశ్వాసాన్నీ, నా కళ్ళల్లో తొణికిసలాడుతున్న ధైర్యాన్నీ అబ్బురంగా చూస్తుండిపోయాడు తేజస్వి !!!

# అన్వేషణ

## వైద్యుల మధుకర్

ప్రయాణవేగం పెరుగుతున్న కొద్ది
దూరం తగ్గుతున్నదన్న ధ్యాసే మరిచి
ఒంటరితనాన్ని గుండెల్లో నింపుకొని
ఏకాకిగా సాగుతున్న జీవితం....

చెట్లు, చేమలు, చెరువులు, కొండలు
పక్షులు, జంతువులు, ఊర్లకు ఊర్లు
మనుషులు మనసులు వెనక్కు సాగిపోతుంటే
గమ్యమెరుగని ప్రయాణం...

జీవితమనే నావలో ఒక్కటిగా సాగినా
ప్రయాణంలో ఓ చివర నీవు మరో చివర నేను
ఒక్కటయ్యేంత చనువున్నా
ఉల్లిపొరలాంటి 'ఈగో' పెంచిన దూరం

జీవం లేని నవ్వును పెదాల చివర్న అంటించి
తడి ఆరిన గుండెల కౌగిట్లో నలిగిపోయి
మనసులు కలవని శారీరక సుఖాన్ని
చీకటిగదిలో పంచుకోలేక.....

బంధాల బందిఖానాలో బానిసనై
బాధ్యతల పేరుతో బందీగా మారి
నేను నువ్వులా సాగి పోగొట్టుకున్న నా అస్తిత్వానికి
విముక్తి గీతాలాపనకు పల్లవికోసం
చీకట్లు మోసుకొస్తున్న భయానికి
వేగం పెరిగే హృదయానికి జడత్వాన్ని జత చేసి
స్వతంత్రత లేని జీవితాన్ని చెరిపేసి
స్వేచ్ఛాగాలుల కోసం అన్వేషిస్తూ...



తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org
New Jersey
VIRTUAL
శ్రీ ప్లవ నామ సంవత్సర
ఉగాది వేడుకలు
On Saturday April 24th, 2021 • 2:30 PM EST
బ్రహ్మశ్రీ మహా సహస్రావధాని
శ్రీ గరికిపాటి నరసింహారావు గారి ప్రవచనం
ఉగాది విశిష్టత మరియు
"కుటుంబ సంబంధాలు - యువత బాధ్యత"
గానలహరి
Panchanga Sravanam by Sri Raghusarma Sankarmanchi
Prasad Kommaraju Singer
Suparna Chaganti Singer
Bharathi Bellamkonda Singer
స్థానిక కళాకారుల నృత్య, గాన వినోదాలు
For more details visit : www.tfasnj.org
www.youtube.com/tfas media
For additional information:
Sreedevi Jagarlamudi 732-470-7055
Bindu Yalamanchili 908-240-3167
Anuradha Para 201-312-5335
Srinivas Cheruvu 732-447-6686
Jyothi Gandi 732-208-9599
Anuradha Dasari 908-907-1502
Ravi Annadanam 917-355-5503
Supporters / Sponsors
COLDWELL BANKER REALTY
Bindu Yalamanchili
(908)240-3167, BinduNJHomes@gmail.com
www.binduNJHomes.com
SOMIREDDY LAW GROUP
Santosh Reddy Somi Reddy Esq.
Main 703-544-2200
Offices: Ashburn, VA | Silver Springs, MD | Hyderabad, India • www.somireddylaw.com
GENOMIC DIAGNOSTICS NA
Please contact for FDA EUA authorized COVID-19 Diagnostic Test Kits.
www.GenomicsNA.com • (973) 801-5800
NEW YORK LIFE
Thevan Theivakumar
Execution Partner, CLFO
Phone : (732)744-3763, Cell : (732)319-8758
ntheivakumar@ft.newyorklife.com
NEW YORK LIFE INSURANCE COMPANY
379 Thornall St , 8th floor, Edison, NJ 08837
Media Support :
mana tv HD
TV5 NEWS
TV ASIA TELUGU HD
TELUGU NRI RADIO
tv9
GNN
SAKSHI TV
US 1 TELEVISION
SUNRISE TV

# సంపూర్ణ చంద్రోదయం

చెన్న రామ మూర్తి
(దీపావళి కథల పోటీలలో తృతీయ బహుమతి గ్రహీత)

'మీరంతా నా కోసం ఇంకా ఎదురు చూస్తూ ఇక్కడే కూర్చున్నారా..' ఇంటికెళ్ళి విశ్రాంతి తీసుకోవచ్చుగా....!' తలుపు మెల్లగా తెరచి, చంద్ర ఆ మాటల్ని అనేసరికి, కారిడార్లో డాక్టర్ కోసం ఎదురు చూస్తున్న రచయితలు, కవులు, పరిచయమున్న పత్రికలవాళ్ళు అవాక్కయ్యారు.

తలుపు మూసుకుంది. బయట కలకలం మొదలైంది.

చంద్రను అందరూ సాహితీలోకంలో 'పూర్ణచంద్ర' అంటారు. నిబద్ధత గల రచయిత. సమాజంలో చోటు చేసుకునే ప్రతి సందర్భానికి ఒక చర్చ ఏర్పాటు చేస్తాడు. సిద్ధాంతాన్ని రూపొందిస్తాడు. గొప్ప కాలమిస్టుగా రూపాంతరం చెందుతాడు. ఆ విషయంపై ఏకంగా ఓ పుస్తకాన్ని సంకలనం చేయనిదే వదలడు. కవులకు రచయితలకు పంచి పెట్టి, దాని మీద విమర్శ, చర్చలతో ఆ సందర్భానికి మంగళం పాడతాడు. అది చంద్ర అంటే.

కల మెత్తిన వీరుడు అని కొందరు, గళమెత్తిన యోధుడు అని ఇంకొందరు, ఆయన చొరవతో ఏ కొత్త పుస్తకం వెలువడుతుందా అని మరికొందరు ఎదురు చూస్తారు. మూడు దశాబ్దాల సాహిత్య చరిత్ర నిండా ఆయన జ్ఞాపకాలు, ఆయన ముద్రికలు, సాహితీ గుభాళింపు పరచుకొని, అభ్యుదయ రచయితలకు, రంగప్రవేశం చేస్తున్న ఉత్సాహ పరులకు కరదీపిక అయ్యాడు ఆయన.

గోపాలకృష్ణ కల్పించుకొని "ఇంకా పదేళ్లు ఉండాల్సిన వాడు. పాపం. ఏ మాయరోగం ఆవహించిందో" అన్నాడు. మల్లికార్జున ముందుకొచ్చి "ఏమిరాశాడు... ఏమి రాశాడు- కరువు దినాల్ని కళ్లకు కట్టాడు. ప్రపంచీకరణ మీద సాహిత్యాన్ని గుప్పించాడు. కంప్యూటరీకరణతో కోల్పోతున్న మానవుడి ఉనికిపై ఏకంగా ధ్వజమెత్తాడు. మారుతున్న మానవీయ విలువలపై పుంఖానుపుంఖాలు వెలువరించాడు. ఎవరండీ.... ఈ కాలంలో ఇంతగా పూసుకొని చేస్తారు," అంటూ పూర్ణచంద్ర గొప్పతనాన్ని కొనియాడాడు..

ఔనౌను...." అంటూ తప్పెట రాంప్రసాద్ ఉద్ఘాటించారు.

ఎవడు ఎవడు ఎవడు ఎవడు
గోడ కట్టినది ఎవ్వడు
మానవ సంబంధాలను
బంధీ చేసిందెవ్వడు.
అంకురార్పణకు ఆజ్యం పోసి
నింగికెగసే ఊహకు,
జవసత్వాలు నింపి
సాగే జలపాతానికి
దారులు నెరిపి
మానవాళికి ఉద్దీపన నిచ్చేవాడిని
ఆపిందెవ్వడు
ఆపేదెవ్వడు.
ఎవడు ఎవడు ఎవడు ఎవడు
ఊహకు కళ్లెం వేసేదెవ్వడు.

పూర్ణచంద్ర వెలువరించిన కవితా సంకలనాలను బట్టీ పడుతూ, ప్రతి వేదికపై వల్లె వేస్తాడు రామ్ ప్రసాద్. ఆ కవితల్లో గుభాళించే మానవత్వపు విలువలంటే ప్రాణం రాంప్రసాద్ కు.

నాలుగైదు కవితల్ని గడగడా చెప్పేసి బాధను భరించలేక బోరున విలపించాడు. నిశ్శబ్దం నిండుకుంది. మిగిలిన సాహితీ వేత్తల హృదయాల్లో విషాదం తాండవించింది. ఇంకేమీ చెప్పలేకపోయారు.

ఎదురుగా వస్తున్న నర్సును చూసి, "డాక్టర్ వస్తారా బయటికి" అన్నాడు మురళీధర్.

"వస్తాడు" పొడిగా అంటూ వెళ్ళింది.

రాంప్రసాద్ వద్దకు వచ్చి మురళీధర్ భుజం తట్టాడు. కొంచెం ప్రక్కగా కదిలి నిల్చున్నారు. మురళీధర్ జేబులోనుంచి నాలుగు పేజీల వ్యాసాన్ని తీసి అందిస్తూ 'సాహిత్యం పేజీకి చంద్రం మీద వ్యాసం రాశా..' అన్నాడు.

బాధలోనూ ఉత్సుకత. మొదటిపేజీ చూశాడు. సాహితీ లోకంలో తారాజువ్వలా ఎదిగిన తీరు ఉంది. చుట్టూ విలయతాండవం చేస్తున్న సమస్యల వలయాలను ఎలా ఛేదించాలో సూత్రీకరించిన వైనం ఉంది. ఎంత ఉప్పెన వచ్చినా ఏమీ పట్టించుకోని, ఏమీ స్పందించని, ఏమీ చెప్పలేని విజ్ఞుల గురించి విలవిలలాడిన సందర్భం ఉంది. జీవిత వాస్తవాన్ని చిత్రించమంటే, అవార్డులకూ రివార్డులకూ అంగలారుస్తూ భావుకతకు వాస్తవికతకు ప్రాణం పోసి ఇదే జీవితం అని చిత్రించే జీవితాలపై ఏవగింపు ఉంది. చివరి పేజీలో సాహితీ ప్రపంచాన్ని సృష్టించిన వీరుడు, కుటుంబ నేపథ్యంలో వీగిపోయిన సందర్భమూ ఉంది. గుండెకు హత్తుకున్నాడు. త్వరగా పంపించన్నా అన్నాడు. కన్నీళ్ళతో జేబులో దోపుకున్నాడు మురళీధర్.

తలుపు తెరుచుకోవడంతో అంతా నిశ్శబ్దమయ్యారు. డాక్టరు, తన వెంట నర్సు, వారి వెంట ఒకరిద్దరు కుటుంబ సభ్యులు బయటికి వచ్చారు.

ముఖాలు దిగాలుగా ఉన్నాయి. అందర్నీ పంపించి డాక్టరు నిలుచున్నారు. వినాలన్న ఆతురత కొందరిలో...., ఏది వినాల్సి వస్తుందేమోనన్న భయం కొందరిలో..... .

డాక్టర్ పెదాలు మెల్లిగా విడివడ్డాయి. పూర్ణచంద్ర మనతో చాలా రోజులు ఉంటాడని భావించలేం. ఒక్కో గంటలో ఒక్కో

రకమైన ప్రవర్తన, చర్యలు కనిపిస్తున్నాయి. నిజ జీవితంలో ఆయన అనుభవించిన ఉద్వేగం గుర్తు చేసుకుంటాడు. కవితలు చెబుతున్నాడు. ఎప్పుడో జరిగిన సాహిత్య గోష్ఠి గురించి, అందులో కవులు రచయితలు చెప్పిన మాటల గురించి చర్చిస్తున్నాడు. ఒక్కో క్షణంలో పల్స్ పూర్తిగా పడిపోయి ఒళ్ళంతా చెమటలు గక్కుతున్నాయి. ఒక్కోసారి హైటెంపరేచర్. ఉడికి పోతున్నాడు. పల్స్ రేటును పెంచాలని ఎంత ప్రయత్నించినా కుదరటంలేదు.

మీరే చూశారుగా మనల్ని విశ్రాంతి తీసుకోమని అంటున్నాడు. ఆయన వింత ప్రవర్తన గమనిస్తే నాకే భయం వేస్తుంది. జాగ్రత్తగా చూసుకోండి. వీలైనంత వరకు డిస్టర్బ్ చేయకుంటే మంచిది. ఇంకో వారం రోజులు మనం ఆయనతో గడపవచ్చు. వివరించి డాక్టర్ తన గదిలోకి వెళ్ళిపోయాడు. విషణ్ణువులయ్యారందరూ.

@@@

పూర్ణ. పూర్తి పేరు సంపూర్ణ. పూర్ణ, చంద్రతో కలిసాక, చంద్ర, పూర్ణచంద్ర అయ్యాడు. పూర్ణ ఆయన మాట జవదాటిన రోజు ఒక్కటి కూడా కనిపించదు. ఆయన కవిత చెబితే వింటుంది. చర్చకు భోజనాలు సిద్ధం చేస్తుంది. సభ ఏర్పాట్లకు ఇద్దరు కొడుకుల్ని సిద్ధం చేస్తుంది. పుస్తకాలు అచ్చు వేయాలంటే నగలు ఒలిచి పూర్ణచంద్రకు అందిస్తుంది. మొదటి కాపీని హృదయానికి హత్తుకుంటుంది. అందరూ వేనోళ్ల కొనియాడితే పులకించిపోతుంది. అచ్చేయించి, పంచగా మిగిలిన పుస్తకాల గట్టాలను ఇంటి నిండా పేర్చి ఉంచుతుంది. అందరికీ ఆత్మీయురాలిగా నిలుస్తుంది. ఉంటే తింటుంది. లేకుంటే గ్లాస్ మంచినీళ్లను మహా ప్రసాదంగా స్వీకరించి గడిపేస్తుంది. పూర్ణచంద్ర కథగా కవితగా వ్యాసంగా నవలగా నాటికగా తన ప్రక్కన వొదిగిపోతాడు. జీవితం పూర్తిగా అర్థం కాని కొడుకులు వాళ్ళ చదువు సంధ్యల్లో మునిగిపోతారు.

ఆసుపత్రి బయట ఆవరణలో పూర్ణచంద్ర మిత్రులంతా పోగయ్యారు. భాష భావజాలం కథ ప్రాంతీయం జాతీయం అంతర్జాతీయం మాండలికం శుద్ధ వ్యవహారికం పలు అంశాల చర్చ అక్కడ కొనసాగుతూ ఉంది. రాంప్రసాద్ మళ్ళీ కవిత అందుకున్నాడు.

"ఏమున్నది ఏమున్నది ఏమున్నది
ఏమున్నది ఇలాతలంలో
నీటి కోసం నీడ కోసం
కూటి కోసం బట్ట కోసం
మనిషిని మనిషే పీక్కుతినే
విష ఘడియల వలయంలోంచి
చెప్పడానికి ఏమున్నది ఏమున్నది.
గగనతలంలో సైతం ఆంక్షల వర్షం
ఏమరపాటుతో హద్దు దాటినా ఫిరంగుల వర్షం
యుద్ధ ట్యాంకులు, అణుబాంబులు,
సమూహమై, సంద్రమై
మానవాళిని మట్టి కలిపిస్తున్న తరుణంలో,
చెప్పడానికి ఏమున్నది ఏమున్నది.
మగాళ్ళు మృగాళ్ళై
మర మనుషులుగా మారి
మమతానురాగాల పంచవటిని
కీకారణ్య రోదనల నిలయంగా మార్చేసిన తరుణంలో
చెప్పడానికి ఏమున్నది ఏమున్నది
ఏమున్నది ఏమున్నది ఏమున్నది
ఏమున్నది ఇలాతలంలో....??... !!!

ఊగిపోయాడు రాంప్రసాద్. మరో పెద్దాయన లేచాడు. "పూర్ణచంద్ర రాసిన "కురుక్షేత్రం" చదివారా. అద్భుతం అద్భుతం. మనిషంటే ఏంటి. మానవ జన్మ ఎందుకు. ఈ జన్మకు ఉద్దీపన ఏది. రేపు చనిపోతాననగా వెనక్కు చూసుకుంటే ఏం మిగలాలో ఎంత చక్కగా వివరించారో.... అబ్బబ్బా" అంటూ పూర్ణచంద్ర రాసిన పుస్తకాల పేర్లు చెబుతూ సందర్భాన్ని వివరిస్తూ పోయాడు. నింగికెగసిన ఊహ, విశ్వమానవుడు, అంతరంగ తరంగ, చిన్నోడి భావ వీచిక, ప్రపంచమా నన్ను తీసుకు పో, ఇంకెన్నాళ్ళు - ఎన్నేళ్ళు, దాహం తీరిన వేళ, దాహం తీరని వేళ, రమాదేవి నవ్వింది, ఆమని కోయిల అంతరంగం... ఒక్కో పుస్తకం ఒక్కో అద్భుతం" అంటూ వివరించాడు.

ఉదయ లేచి "అవార్డులు కావాలన్నాడా.. బహుమతులు కోరాడా... లేదు. కేవలం మన కోసం.... మన అందరి కోసం.... సృష్టించిన సాహిత్యం.... వీటిల్లో మన అందరి జీవితాలు ఉన్నాయి. అందుకే ఆయన మన అందరికీ సాహిత్యాన్ని పంచాడు.... ఆర్థికంగా చితికిపోయిన రోజు సైతం ఎవరి వద్ద చెయ్యి చాపని మహనీయుడు ఆయన. ఆ మాటలకందరి కళ్ళలో కన్నీళ్లు చిప్పించాయి.

GENOMIC
DIAGNOSTICS NA
FDA EUA authorized COVID-19 Diagnostic Test Kits.
(973) 801-5800 www.GenomicsNA.com

వారం రోజులు గడిచాయి.. పూర్ణచంద్ర తుది శ్వాస వదిలాడు. మిత్రులంతా పురమాయించుకుని అన్ని పనులూ జఠిపించారు. మరో పక్షం రోజులు గడిచాయి.

పూర్ణ, రాంప్రసాద్ ఆర్థిక విషయాల గురించి మాట్లాడుకున్నారు. అన్నీ తరచి చూస్తే ఇంకో రెండు లక్షల దాకా అప్పులు తీర్చాల్సి వచ్చింది. యోచించారు. స్మృత్యంజలి ఏర్పాటు చేసి ఉన్న పుస్తకాలను అమ్మగా వచ్చిన డబ్బులతో అప్పు తీరుద్దాం అనే నిర్ణయానికి వచ్చారు.

లలిత కళా వేదికలో పూర్ణచంద్ర స్మృత్యంజలి ఏర్పాటు చేశారు. హాలు నిండా సాహితీమిత్రులు ప్రేక్షకులు. సభ మధ్యలో రాంప్రసాద్ ఒక ప్రకటన వినిపించాడు.

ఒక గొప్పమైన విషయం. అందరికీ విన్నవించుకుంటున్నాను. పూర్ణచంద్ర సాహితీ సృష్టిని తలిస్తే ఆకాశమంత ఎదిగాడని చెప్పక తప్పదు. ఈ విషయం అందరికీ ఎరుకే. తపన పడ్డాడు. ఆవేదన చెందాడు. మనిషిని ప్రేమించాడు. మమతలు కావాలనుకున్నాడు. సాహిత్యాన్ని ప్రేమించాడు. సాహితీ సంపదను ప్రోగేసాడు.

మరో కోణంలో చూస్తే ఆయన పూర్తిగా ఆర్థిక తత్వాన్ని వదిలేశాడు. ఆ వైపు చూడనైనా చూడలేదు. కుటుంబానికి సైతం ఏమీ చేయలేకపోయాడు. పోగా పుస్తకాల పబ్లిషర్స్ కి ఇంకా చెల్లించాల్సిందే రెండు లక్షల దాకా ఉంది.

అంత గొప్ప వ్యక్తి అప్పుల్లో పోయాడనటం సరికాదని ఓ నిర్ణయానికి వచ్చాం. ఆయన పంచగా మిగిలిన పుస్తకాలు చాలా ఉన్నాయి. ఎవరికి ఏ పుస్తకం కావలిస్తే అది తీసుకోండి. మీకు తోచినంత డబ్బులు ఇవ్వండి. ఆ డబ్బులతో.... అప్పుగా ఇవ్వాల్సింది ఇచ్చేస్తాం. మా విన్నపాన్ని మన్నించ వలసిందిగా కోరుతున్నాం. అంటూ ముగించాడు.

సభ ముగిసింది. పుస్తకాల వద్ద చాలా మంది గుమికూడి తీసుకుంటున్నారు. ఎవ్వరూ పూర్తి వెల చెల్లించడం లేదు. అంతా కలిపి యాభై వేలు దాటలేదు.

పరిస్థితి గమనించిన సిద్ధార్థ వేదిక పైకి వచ్చాడు. "సభకు నమస్కారం. సాహితీవేత్తలకు మిత్రులకు నమస్కారం. ఎవరు తీసుకున్న పుస్తకాన్ని వాళ్ళు వెనక్కి ఇచ్చేయండి. అమ్మకాలు అవసరం లేదు. పూర్ణచంద్ర చెల్లించాల్సిన మొత్తాన్ని అన్నింటినీ నేను చెల్లిస్తా.. ఒక గొప్ప రచయితకు ఇలాంటి పరిస్థితి ఎదురు కావడం దురదృష్టకరం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇది కాదు.... అంటూ వేదికపై రాంప్రసాదుకు రెండు లక్షల యాభై వేలు చెక్కు అందించాడు.

పుస్తకాలన్నింటినీ జాగ్రత్తగా కట్టలు కట్టించి, పూర్ణచంద్ర ఇంటికి చేర్చారు.

రమాదేవికి, కుమారులకు ధైర్యం ఇచ్చాడు. భవిష్యత్ కార్యాచరణ రచించారు సిద్ధార్థ, రాంప్రసాద్.

అవార్డుల కోసం వెలువడుతున్న ప్రతి ప్రకటనకు స్పందించి పుస్తకాలను పంపించసాగారు.

అవార్డుల పరంపర మొదలైంది. నగదు బహుమతులు వెతుక్కుంటూ రాసాగాయి.

పూర్ణచంద్ర సాహిత్యానికి కేంద్రసాహిత్య అకాడమీ అవార్డును ప్రకటించింది. పూర్ణచంద్రోదయం ఆరంభమైంది.

హృదయం పులకించింది.

మిత్రులు ట్రస్టు ఏర్పాటు చేసి పూర్ణచంద్ర పేరుతో అవార్డు ప్రకటించాలని సిద్ధమయ్యారు.

@@@


మనిషి విశ్వ మానవుడిగా ఎదగాల్సిన చోట
మానవత్వం ఎల్లెడలా విరబూయాల్సిన చోట
శాంతి కపోతం రివ్వున నింగిన మెరవాల్సిన చోట
ఉజ్వల చైతన్య గీతిక రాగరంజితమవ్వాల్సిన చోట
చిమ్మచీకటి ఆవహించి
మనిషే మాయమైన చోట
ఏమున్నది ఏమున్నది ఏమున్నది
చెప్పటానికి ఏమున్నది ఇలాతలంలో....
సంపూర్ణ చంద్రోదయం ఆరంభమయ్యింది.

---


Polepalle Foundation and the HELP Foundation.org

HELP FOUNDATION
HEALTH AND EDUCATION FOR LESS PRIVILEGED

We (Sankara Rao, as a Board of Trustee from 1984 to 87 and Madhavi Polepalle, as a volunteer) havebeen associated with the TFAS since its inception in 1984, and also are proudly associated with the TriMurthy Day since its inaugural event in 1987. It is our wish this tradition be continued in the years to come. We are and will be very happy to sponsor the annual TriMurthy Day thru Polepalle Foundation and HELP Foundation.org jointly. We want to thank TFAS for giving us this opportunity.


తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society, New Jersey, USA
WWW.TFASNJ.ORG
Telugu Fine Arts Society (TFAS),
in association with: BUDDHA-CEO Quantum Foundation Presents ...
|| YAMUNA ||
6 Weeks ONLINE Guided Meditation
For Corporate, Business Leaders & Professionals
6 WEEKS of FREE Guided Breath-Mindfulness Meditation
enhanced with mystical music and
wisdom sessions on how meditation enhances
key skills including self empowered teams,
purpose alignment and goal manifestation.
DAILY
From Sunday
28th March to
06th May, 2021
8:30 pm - 10 pm EST
March 28 - May 06
FREE ENTRY
Mr. Chandra Pulamarasetti
Founder - Buddha-CEO Foundation,
Successful Entrepreneur & MNC Exec
Register "Yamuna" Program at: https://www.buddhaceo.org/yamuna

# తడిసిన హృది

**నాగజ్యోతిశేఖర్**

దిగులు మేఘం కప్పుకొని ఆకాశమంతా  నా హృదయంలానే నల్లని కాన్వాసులా ఉంది. భారపు మబ్బుల మసకచూపుల్ని ఆరేసుకుంటూ... నా కళ్ళలోని కలల్లానే దుఃఖాన్ని ప్రసవిస్తున్నట్టు ఉంది. మనసంతా ముసురు పట్టి చిత్తడి రహదారిలా నలుగుతున్నది.

నాకే ఎందుకిలా జరుగుతుంది!? వేదనంతా నా గుండెల్లోనే ఎందుకు ఇలా గూడు కట్టుకొని స్థిరంగా ఉండాలని యత్నిస్తోంది!? అన్నీ జవాబులు లేని ప్రశ్నలే! నన్ను ములుకులై గుచ్చుతున్నాయి. ఈ ఆస్పత్రి గోడలన్నీ నా ఆశల్ని చిదిమేసిన శిలా పాదాల్లా తోస్తున్నాయి. ఈ వాసన దహనమైన నా స్వప్నదేహాలనుండి వస్తున్నట్టు అనిపించి నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది.

నావంకే బాధగా చూస్తున్న మా బావమరిది తో గుండె గొంతుకలో కొట్టుకులాడుతుండగా... "నావల్ల కాదు! అంతా మీ చేతులతోనే కానివ్వండి" అంటూ ఆస్పత్రి గది నుండి చరచరా బయటికి నడుస్తూ... గుమ్మం దగ్గర ఆగి వెనక్కి చూసాను. అంత క్రితమే స్పృహలోకి వచ్చిన "స్నిగ్ధ"... నా భార్య!

కన్నీళ్లు నిండిన కతో  నావంకే చూస్తోంది! ఆ చూపులు నాకేవో చెప్పాలని తపిస్తున్నాయి! ఒక్క క్షణం బాధావీచిక నన్ను తాకింది! అంతలోనే నా వేదన కోపంగా మారి . . .ఏహ్యంగా తనవంక చూసి వడివడిగా బయటకు నడిచాను.

బయట కుర్చీలో కూలబడి రోదిస్తున్న మా అమ్మను చూడగానే. మరలా నా గుండెను ఎవరో నొక్కిపట్టినట్లుఅనిపించింది. దుఃఖాన్ని గొంతు నులిమి ఎలాగో "అమ్మా. ." అన్నాను.

చప్పున తలెత్తి చూసి,"బాబూ. . . నువ్వెంత దురదృష్టవంతుడివి ఐపోయావురా! నీకిలాంటి స్థితి తెచ్చిన దాన్ని చూస్తుంటే నా కడుపు మండుపోతుంది. నిన్నిలా చూడలేకున్నాను రా! ఎన్నిసార్లు ఇలా గాయపడుతూ ఎదురు చూస్తావురా! మన ఖర్మ అంతా!" అంటూ.. నన్ను పట్టుకొని దుఃఖసంద్రమైపోతున్న అమ్మను ఓదార్చడం నావల్ల కాలేదు. అసలు నన్ను ఓదార్చుకోవడం నావల్ల అయితే కదా. . .తనని ఓదార్చడానికి!! అమ్మ చెప్పింది నిజమే! నా ఈ దుస్థితికి నేను వాడినచెట్టునవ్వడానికి 'తనే... స్నిగ్ధే కారణం'!గుండె రగిలిపోతుంటే... అక్కడ నిలబడలేక అమ్మ చేతుల్ని మెల్లగా విడిపించుకొని ఆస్పత్రి బయటికి నడిచాను. నా మౌనాన్ని చూస్తూ అమ్మ మరింత బిగ్గరగా ఏడవడం వినిపిస్తున్నా ఆగకుండా . . రోడ్డు మీదికి వచ్చేసాను.

అస్థిమితంగా. . . అగమ్యంగా. . .అలా ఒంటరిగా నడుస్తూనే ఉన్నాను. అలా ఎంత దూరం నడిచానో తెలీదు. ఇంతలో కరిగిన మేఘం నన్నుపిలుస్తున్నట్టు ఒక చినుకు నాపై టప్పున పడింది. తలెత్తి చూసా! ఆకాశం కాసేపట్లో వానశిశువును కనబోతున్నది అని అర్థం అయ్యింది. వానంటే స్నిగ్ధకు చాలా ఇష్టం. ప్రేమించుకునే రోజుల్లో తన చేతుల్లో చెయ్యేసి ఇలా చినుకుల సడిలో తడుస్తూనడిచిన పారవశ్యక్షణాలు గుర్తుకువచ్చాయి! ఒక్కసారిగా తలవిదిల్చాను. తననుండి దూరంగా రావాలని చూస్తుంటే . . . ప్రకృతి కూడా తన స్మృతుల్నే గుర్తుకుతెస్తున్నది. ఇప్పుడు ఈ వానజల్లు నాఊహాలపై విసిరిన వెతల వలలా అనిపించి, మనసంతా బందీ అయినట్టు ఊపిరిసలపడం లేదు.

"లేదు.. లేదు... ఇప్పుడు ఈ వానంటే.. నాకిష్టం లేదు!". తనని నన్ను తాకనివ్వను. వర్షం నన్ను ముంచేలోగా.. తన నుండి పారిపోవాలి... ఎస్స్.. అనుకుంటూ.. చుట్టూ చూసాను. ఏదో చిన్న ఇంటి అరుగు కనిపించింది. గబగబా మెట్లుఎక్కి ఆ ఇంటి చూరుకిందికి దూరాను.

"నేనే గెలిచాను!ఈ పాడువాన నన్ను తాకాలేకపోయింది" అనుకునేంతలోనే. . నేను కోపంతో తనను విదిలించినప్పుడల్లా బతిమాలుతూ చేతులుచాచి నన్ను దగ్గరకు తీసుకునే అచ్చు స్నిగ్ధలానే వానజల్లు తుంపరతుంపరగా నామీదికి జరగసాగింది. దానికి గాలి వత్తాసు పలుకుతోంది! నేను వెనక్కి వెనక్కి జరుగుతూ... వేసిఉన్న ఆ ఇంటితలుపులమీద నా బరువు ఆన్చాను.

రెండు తలుపులు ఉన్న పాతకాలపు గుమ్మం అది. లోపల గడియపెట్టి ఉన్నట్టుంది. నేను జారబడడంతో లోపలికి నెట్టినట్టు శబ్దం వచ్చింది. వెంటనే లోపలి నుండి "ఎవరూ... "అన్న మగగొంతు వినిపించింది. వెంటనే గతుక్కుమని తలుపునుండి ముందుకు జరిగి సర్దుకున్నాను. ఒక్క క్షణం వెళ్లిపోదాం అని చూస్తే... చినుకు పళ్లేసుకొని వెక్కిరింపుగా నవ్వుతున్నది వాన! ఉక్రోషంగా వెనక్కిజరిగి మరలా తలుపుని గుద్దుకున్నా!

ఈసారి "ఎవరూ.. " అన్న గొంతుతోపాటు ఎవరో గడియతీస్తున్న శబ్దం వినపడింది. సర్దుకునిలబడ్డాను. "ఎవరు కావాలంటూ. . . "ఒక ముప్పై, ముప్పై ఐదేళ్ల వయస్సుఉన్న ఒకతను గుబురు గడ్డంతో, కొద్దిగా నలిగిన బట్టల్లో సన్నగా ఉండి నావంకే సందేహంగా చూస్తూ అడిగాడు.

"అదీ. . . నేను. . వర్షంవస్తుంటేనూ. . . "అన్నాను తడబాటుగా. వెంటనే అతను "అయ్యో. . అలాగా. . . తడుస్తున్నట్టున్నారు. రండి లోపలికి. . "! అంటూ. . ఏదో గుర్తుకువచ్చినట్లుగా. . . "అయ్యోరూ. . మీరా. . రండి రండి. బావున్నారా! వెంటనే గుర్తుపట్టలేకపోయాను. ఏమీ అనుకోకండి. ముందు లోపలికిరండి. "అంటూ నా చేయి పట్టుకొని లోపలికి తీసుకెళ్లాడు.

నాకుమాత్రం అతనెవరో అసలు గుర్తుకురాలేదు. సందేహిస్తూనే లోపలికివెళ్ళాను అతనితో. చిన్నఇల్లు అది. మేము నిలబడ్డ హాలు చివర చిన్న వంటిల్లు, దానిని ఆనుకుని రెండు గదులూ కనిపించాయి. పెద్దగా వస్తువులేమీ లేవు. ఒకరకమైన దైన్యం కనిపిస్తున్నది అక్కడ. పేదరికపు గుర్తులతో. . . మాసిన గోడలూ. . చిక్కిన వంట ఇంటి సామాన్లతో! నన్ను ఒక కుర్చీలో కూర్చోబెట్టి గబగబా వంటగదిలోకి వెళ్ళాడు. చిన్న కిరోసిన్ స్టవ్ ఉంది అక్కడ. దాన్ని వెలిగించి చిన్నగిన్నెలో టీ పెట్టి . . . నావద్దకు వచ్చి కిందనే కూర్చుని అయోమయంగా చూస్తున్న నావంక "అయ్యోరూ! నన్ను గుర్తుపట్టారా! వీరాసామి కొడుకు శీనుని. దాదాపు ఐదేళ్లు అయి ఉంటుంది మిమ్మల్ని చూసి. ఎలా ఉన్నారు అయ్యా! పెళ్ళీ అదీ

అయ్యిందా! మిమ్మల్ని చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. "గబగబా మాట్లేడేస్తున్న అతన్ని అప్పుడు తేరిపారా చూసాను. 'నిజమే! అవే కళ్ళు. వీరాసామి కొడుకు శీనే! బాగాచిక్కి గెడ్డం పెంచడంవల్ల, అదీకాక ఎక్కడో గోదావరి అవతల భైరవలంకలో ఉండే ఇతన్ని ఈ పట్నంలో చూడడంతో వెంటనే గుర్తుపట్టలేకపోయాను'. నాకూ ఒక్కసారిగా సంతోషం వేసింది.

"శీనూ.. . ఎలా ఉన్నావ్? ఇక్కడ ఏం చేస్తున్నావ్? నిన్ను ఇలా చూడడం చాలా ఆనందంగా ఉంది. మీవాళ్ళంతా ఎలా ఉన్నారు. నన్ను బాగానే గుర్తుపెట్టుకొన్నావే!" నవ్వుతూ అన్నాను. "మిమ్మల్ని ఏడ మర్చిపోతాం అయ్యోరూ! ఎక్కడో లంకల్లో ఉన్న మా బిడ్డలకు చదువు సెప్పి పెయోజకులుగా చేసిన మిమ్మల్ని ఎలామర్చిపోతాం??". అంటూనే అంతలోనే నోటికి తువ్వాలు అడ్డం పెట్టుకొని, "నా బిడ్డనే మీతాన చదివించే యోగం నాకు లేకపోయింది!"అంటూ ఏడ్వసాగాడు. నాగుండె కలుక్కుమంది. నిజమే ఇతని బిడ్డకు చదువు చెప్పలేక పోయాను. ఎప్పటికీ చెప్పలేను కూడా! గతం కెరటం నా గుండెల్లో పెళ్లున దుఃఖమై విరిగింది! అయినా వెంటనే తేరుకొని శీను భుజాలు తడుతూ.. "బాధపడకు శీనూ! గతాన్ని మనం మార్చలేం. ఏంచేస్తాం? విధి అలా ఉంది. నువ్వు ధైర్యంగా ఉండాలి. నీకు జరిగింది చాలా అన్యాయమే. కానీ ఏమి చేయగలం. దేవుని చేతిలో అందరం కీలుబొమ్మలం. " నేను ఓదార్చేకొద్దీ అతని దుఃఖం ఈవర్షంలానే ఎక్కువకాసాగింది. గతంలోకి నన్ను ఈడ్చుకొడుతూ . . . తూర్పుగోదావరి జిల్లాలోని ఒక లంక గ్రామం ఒడ్డుకు నన్ను విసిరేసింది.

అవి నేను మొట్టమొదటిగా ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరిన రోజులు. మొదటి పోస్టింగే నాకు గోదావరి ఆవల భైరవలంక అనే చిన్ని గ్రామంలో పడింది. యువరక్తం వల్ల నాకంత బెరుకు అనిపించలేదు. పైగా చిన్నప్పటి నుండీ పట్నపు కాంక్రీటరణ్యంలో పెరిగానేమో...పచ్చపచ్చగా కళకళలాడుతూ . . చుట్టూ చెట్ల సింగారంతో. . . గోదావరి గలగలలతో. . . హాయిగొలిపే సౌందర్య చిత్రంలా ఉన్న ఆ కోనసీమ ప్రాంతం నన్ను ఎంతో ఆకట్టుకుంది. పాఠశాల కూడా చాలా ఆహ్లాద కరమైన పరిసరాల్లో ఉంది. గ్రామస్తులు కూడా ఎంతో బాగా స్వాగతించారు.

ఆ ఊరిపెద్ద వీరాసామి నన్ను చాలా గౌరవించి, "అయ్యోరూ! మా ఊరికి బడిచెప్పడానికి రావడానికి ఎవరూ ఇష్టపడడం లేదు. మా బిడ్డలకు అక్షరయోగం ఇవ్వండి మీరైనా! ఈ ఊరు మీ మేలు మర్చిపోదు. లంక గ్రామం అవడమే మా ఊరికి శాపంగా మారింది. మీరైనా మా లంకను ఈసడించుకోకుండా... మా పిల్లోళ్లను సాకండయ్యా! మీకు ఎలాంటి సహకారం కావాలన్నా మా కుర్రోళ్ళు ఉన్నారు. " అంటూ తనకొడుకు శీనుని చూపాడు. నవ్వుతూ దణ్ణం పెట్టాడు శీను.

నేనూ ప్రతినమస్కారం పెడుతూ ,"వీరాసామి గారూ! మీ గ్రామం లంక ఐనంతమాత్రన, ఇక్కడికి సరైన రహదారి లేక రేవు దాటి రావాల్సి వచ్చినంత మాత్రాన... మీ బిడ్డల్నీ, మీ ఊరినీ చిన్నచూపు చూసే పనిలేదు. ఇంకా మారుమూల గ్రామాల్లో, మన్యంలో కూడా అకుంఠిత దీక్షతో పనిచేస్తూ . . . అక్కడి వారిని విద్యావంతులు చేస్తూ విజయాలు సాధిస్తున్న ఉపాధ్యాయులు ఎందరో ఉన్నారు. వారే నాకు స్ఫూర్తి. మీ గ్రామంలో ఒకడిగా ఉండి, మీ పిల్లల్ని తీర్చిదిద్దే బాధ్యత నాదీ! అయితే నేను ఇక్కడ మకాం పెట్టడానికి వీలుపడని స్థితి. దగ్గర్లో ఉన్న యానాం నుండి వస్తాను. మీరందరూ సహకరిస్తే బడి ద్వారా ఈ ఊరినీ బాగుచేసుకుందాం "అన్నాను మనస్ఫూర్తిగా!

వెంటనే అందరూ చప్పట్లు కొట్టి వారి సంతోషాన్నీ వ్యక్తపరిచారు. అంతలో అక్కడున్న ఆడవాళ్ళల్లో ఒకామె తన చంకలో ఉన్న నాలుగేళ్ల పిల్లవాన్ని దింపి పక్కనే ఉన్న మందారం పూలు రెండుకోసి ,వాడి చేతికి ఇచ్చి నావద్దకు పంపింది. వాడు ముద్దుముద్దుగా నడుస్తూ. . . మధ్య మధ్యలో వాళ్ళ అమ్మవంక చూస్తూ. . . నావద్దకు వచ్చి, బిడియంగా నిలబడి, మరలా వాళ్ళ అమ్మ వంక చూసాడు. ఆమె చిరునవ్వుతో ఆ పూలు నాకిచ్చి, దణ్ణం పెట్టమని సైగ చేసింది. వాడు సరే అన్నట్లు తలఊపి నాకు ఆ పూలు అందించి, తన చిట్టి చేతులతో నమస్కారం చేసాడు. చారడేసి కళ్ళను గుండ్రంగా తిప్పుతూ, నావంక నిర్మలంగా చూస్తున్న వాడిని వెంటనే ఎత్తుకొని ముద్దుపెట్టుకొని పైకెగరేసి,"నీ పేరేంటి నాన్నా!"అని అడిగాను. వాడు సిగ్గుతో తలవంచుకొని చూస్తుంటే. . . వీరాసామి దగ్గరకు వచ్చి నా చేతుల్లోంచి వాణ్ణి సుతిమెత్తగా తీసుకొని,"వీడు నా మనవడు పండు అయ్యోరూ. . . ! మా శీను కొడుకు. "అంటూ ముద్దాడాడు. వాడు కిలకిలమని నవ్వుతూ, అతని చేతుల్లోంచి జారి వాళ్లమ్మ వద్దకు పరిగెత్తాడు. "చాలా అల్లరోడయ్యా! వచ్చే ఏడో, పయ్యేచ్చే ఏడో మీ తానకే వత్తాడు చదువుకు. వాడి తిక్క కుదర్చాలి మీరు!" అన్నాడు వీరాసామి గట్టిగా నవ్వుతూ.

అలా ఏర్పడింది పండుతో నా పరిచయం. నేను రోజూ యానాం నుండి గోగుల్లంక వచ్చి అక్కడ రేవు దాటి. . మరలా కొంత దూరం బండిపై వెళ్లి అక్కడ మరో రేవు దాటితే భైరవలంక వచ్చేది. కాస్త శ్రమ అయినా. . . అలాంటి చోట పనిచేస్తేనే, నన్ను నేను నిరూపించుకునే మంచి అవకాశం అనిపించింది. సవాలుగా తీసుకొని పిల్లల్ని అందరినీ తీర్చిదిద్దడం మొదలుపెట్టాను. ఆరునెలల్లోనే మంచి పట్టు సాధించాను. చాలా తృప్తిగా, ఉత్సహంగా అనిపించేది! నా కష్టపడే తత్వం చూసి ఊరిజనం కూడా చాలా గౌరవించడం మొదలు పెట్టారు. ఊరి సమస్యల్ని పరిష్కరించడానికి యువతను పోగుచేసి మాట్లాడే వాణ్ణి! ముఖ్యంగా... ఊరికి వంతెన సాధించడానికి వారి చేత ప్రతీ నాయకునకూ విజ్ఞప్తి పత్రాలు రాయించే వాణ్ణి. నాకు తెలిసిన నాయకులను వారి తరుపున అభ్యర్థించే వాణ్ణి. వైద్యానికి వెళ్లాలన్నా, నిత్యావసరరాలకూ, కూలికీ, ఏ పనులకు వెళ్లాలన్నా వారికి పడవే గతి. చుట్టూ నీరు. మరేమార్గమూ లేదు. భారీ వర్షాలకు, తుఫాన్లకూ,వరదలకూ భయం గుప్పెట్లో కొట్టుకుపోయేది ఆ లంక. కనీస సహాయం కూడా అందేది కాదు విపత్కర పరిస్థితుల్లోదూరాన రేవుదాటి ఉన్నత పాఠశాలకు, కళాశాలకూ వెళ్లలేక చాలామంది ఆడపిల్లలు చదువుమానేశారు. మగపిల్లలు వెళుతున్నా. . . రోజూ సంకటంగానే ఉండేది.

ఈ విషయం గూర్చి మాట్లాడుతున్నప్పుడు వీరాసామి "ఎన్నోసార్లు నీటి పాలైన వారు ఎందరో !"అని వాపోయేవాడు. మా తలరాతలు నీటిరాతలు ఐపోయాయని నిట్టూరుస్తూ, 'ఎన్నికల్లో

తప్పా పట్టించుకోని యంత్రాంగం చుట్టూ ఎంత తిరిగినా యాభై ఏళ్లకు పైగా వంతెన సాధించలేకపోయామని' మొత్తుకొనే వాడు!. నేను వారికి ధైర్యం చెప్పి నా ప్రయత్నాలు నేను చేస్తుండేవాడిని.

కాలం ఏడాది దాటిపోయినా నేనేమీ సాధించలేకపోయాను వంతెన విషయంలో. త్వరలోనే ఉన్న ఎన్నికల్లో ఈ విషయమై గ్రామస్థులనందరినీ ఏకం చేసి ఎలాగైనా వంతెన విషయమై నాయకులపై ఒత్తిడి తేవాలని యువత అందరినీ చైతన్య పరిచాను. ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నాం అందరం.

వీరాసామి ఎప్పుడు నావద్దకు వచ్చినా కూడా పండు వచ్చేవాడు. వాడి చిట్టి చేతుల్లో నాకోసం ఎప్పుడూ ఏదో ఒక తాయిలం పొట్లం ఉండేది. నవ్వుతూ తీసుకొని, వాణ్ణి వొళ్ళో కూర్చోబెట్టుకొని వాడికే తినిపిస్తూ. . . కబుర్లు చెప్పేవాన్ని. వాడి పొట్టలో ఎన్ని కబుర్లో! "మా బడికి వస్తావురా" అంటే. . . "మొన్న పెద్దయ్యాక వస్తాను" అంటూ తుర్రుమనే వాడు. "భలే ఉంది అయ్యోరూ! మీ ఇద్దరి సావాసం!"అని నవ్వేవాడు వీరాసామి.

కథ ఇలా సుఖంగా గడిచిపోతే... ఆ ఊరు నాకు ఒక బాధాచిహ్నంగా మిగలకపోదును. వర్షాకాలం మొదలయ్యింది. గోదావరి నీళ్లొసుకొని నిండుబిగర్భిణిలా కదులుతోంది. వరద నీరు కూడా కవలపిల్లై తన గర్భంలో ఇమిడినప్పుడల్లా... మరింత నిండుగా ప్రవహిస్తూ... ఒడ్డుహద్దుల్ని దాటి,ఇళ్ల గుమ్మాలను తాకేది. ఆకలేస్తే కొన్ని జీవాలనూ, నివాసాలనూ కూడా తనతో పాటే తీసుకుపోయేది.బిక్కుబిక్కుమంటూ చూసే లంకగ్రామాల్ని తన ఆధీనంలో ఉంచుకుంటూ జనాల గోశను తనహోరులో కలిపేసుకునేది. ఆ సమయంలో కూడా బతుకుపోరు ఆగదు కదా! ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని నిత్యం గోదారమ్మ కు మొక్కుతూ రేవు దాటేవారు జనం. వారితో పాటే నేనూ! విధి నిర్వహణ తప్పదు కదా! ఈత వచ్చు అన్న ధైర్యం ఒకటీ. . . ఎంత వర్షమైనా బడికి వెళ్ళేవాడిని.

రేవు నిమ్మళంగా ఉన్నప్పుడు చూసి పడవ వేసేవాడు బల్లకట్టు రమణ. ఎప్పుడూ ఎంతో ఉషారుగా పల్లెపదాలు పాడుతూ. . . పడవెక్కిన వారితో గోదారి జిల్లా సొంతమైన వెటకారపు మాటలతో నవ్విస్తూ సునాయాసంగా ఆవలి ఒడ్డుకు చేర్చేవాడు. ఒకరకంగా భైరవ లంకకూ, బయటి ప్రపంచానికి అతనే వారధి! రోజూ ప్రయాణించే వాణ్ణేమో రమణతో చనువు బాగానే పెరిగింది.

ఒకరోజు ఎప్పటిలా బడి ముగించుకొని రేవు వైపు వెళుతున్న నాకు వీరాసామి పండుతో కలిసి ఎక్కడికో వెళ్లడం కనిపించింది. అతణ్ణి చూసి ఆగిన నన్ను కలిసి "మా చిన్నమ్మాయి మురమళ్ల లో ఉంది అయ్యోరూ! దానిని చూడ్డానికి పోతున్నా! అల్లుడితో ఏదో చిన్న తగువు. వెంటనే రమ్మని కబురంపింది. అందుకే సందలడిపోయినా బయలుదేరాను. శీను పనిమీద యానాం పోయాడు. వీడేమో నాతో వస్తానని బయలుదేరి కూచున్నాడు. వద్దంటే ఒకటే పేచీ! మా చిన్నమ్మాయి పిల్లలు ఉన్నారులెండి. ఆళ్ళతో మచ్చిక వీడికి. ఎందుకని సర్లేమ్మని తీసుకుపోతున్నా!" అన్నాడు. "అవునా సరే పదండి "అంటూ ఆకాశంకేసి చూసా! నల్లటి మబ్బుల్ని పొగేసుకుంటుంది. వర్షం వచ్చే సూచనలు ఉన్నాయి. త్వరగా రేవు దాటాలని వడివడిగా ఒడ్డుకు చేరుకున్నాము. అప్పుడే రమణ ఆ ఒడ్డు నుండి వస్తున్న జనాన్ని దింపుతున్నాడు. నాకు అసహనంగా అనిపించింది. ఇప్పుడు రేవు దాటక పోతే. . . ఈ వర్షానికి రాత్రంతా ఇక్కడే ఉండాలి. నేను అర్జంటుగా కాకినాడ వెళ్లే పని ఉంది. తిరిగి రేపు బడికి అందుకోవాలి. ఇలా ఆలోచిస్తూ. . . "రమణా! త్వరగా!" అన్నాను. రమణ నవ్వుతూ చెయ్యూపి ,"అయ్యోరూ! మేఘం కమ్ముకొస్తుంది. తెడ్డేయ్యడం కొంచెం కష్టమేమోనండీ "అన్నాడు. నేను ఏదో చెప్పేలోపే. . . వీరాసామి, "ఏంట్రోయ్. . ! కొత్తగా మాట్లాడుతున్నావ్? మంచి పోటు మీద ఉన్నప్పుడే పడవ నడిపేవాడివి. ఈరోజు ఏటి ఇలా మాట్టాడుతున్నావ్? మేగమేగా! వాన రాలేదుగా ఇంకా! చిటికెలో దాటించేస్తావ్" అన్నాడు. "అవుననుకో బాబాయ్! మనకంటే ఇదే బతుకుమూలాన నదురూ, బెదురూ ఉండదు. అయ్యోరూ అలా కాదుగా. . . " అంటూ నసిగాడు రమణ. నాకు కొంచెం ఉక్రోషం గా అనిపించి, "నీకు ధైర్యం ఉంటే నడుపు రమణా! నాకేం భయం లేదు. నాకు ఈత కూడా వచ్చు. పైగా నాకు కాకినాడలో అత్యవసర పని ఉంది" అన్నాను. కొద్దిసేపు ఆలోచించి, ఆకాశంలోకి ఒకసారి చూసి, "సరే అయితే. . . అలానే ఎక్కండి" అంటూ పడవ తీసాడు రమణ.

"హమ్మయ్య!" అనుకుంటూ. . . అక్కడ చేరిన వాళ్ళు అందరూ పడవ ఎక్కాము. రోజువారీ కన్నా, వర్షం భయంతో. . . త్వరగా అవతలికి చేరాలని ఎక్కువ మందే ఎక్కారు. తెడ్డు వేసాడు రమణ. ఎక్కడో ఫెళ్ళున ఉరిమింది. ఒక్కసారిగా అందరం ఉలిక్కిపడ్డాం. రమణ మాత్రం తెడ్డు వెయ్యసాగాడు తన అలవాటు ప్రకారం. పై నుంచి వరదనీరు చేరడంతో కొంచెం ప్రవాహం వడిగానే ఉంది. కానీ రమణ చాకచక్యంగా నడపసాగాడు. నేను పండు గాడితో మాటల్లో పడ్డాను. "వంతెన వుండి ఉంటే. . . ఎంత బావుండేదో" అన్న వీరాసామి మాట పూర్తవుతూనే. . . ఈదురుగాలి అతని మాటను మింగేసింది. ఒక్కసారిగా కుంభవృష్టి గా వాన కురవడం మొదలైంది. పడవ సరిగ్గా నడిమధ్యలో ఉంది. వెనక్కి గానీ, ముందుకుగానీ వెళ్ళడానికి లేదు. గట్టిగా వీస్తున్న గాలికి పడవ అటూ ఇటూ ఊగడం మొదలుపెట్టింది. పడవలోని వారు ఒక్కసారిగా అరవడం మొదలుపెట్టారు. రమణా, వీరాసామి, నేను "వాళ్ళని కంగారుపడొద్దని" కేకలు వేశాం. రమణ తన శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. . . పడవను బాలెన్స్ చెయ్యడానికి. కానీ ప్రకృతి ప్రకోపం ముందు మా బలం ఓడిపోయింది. అల్లకల్లోలంగా ఉన్న ఆ వాతావరణంలో. . బెంబేలెత్తిన పడవ ఒక్కసారిగా బోల్తాపడింది. తల్లకిందులై గోదారమ్మ ఒడిలో చెల్లాచెదురుగా పడ్డాము. ఒక్కసారిగా నీటిలో మునగడంతో ఉక్కిరిబిక్కిరి అయ్యి... అంతలోనే తేరుకొని నీటి లోపల ఈదుకుంటూ. . . పడవకు కొంచెం దూరంలో తేలి చుట్టూ చూసాను. ఆడవాళ్ళూ, పిల్లలూ, ముసలివాళ్ళూ గగ్గోలుగా అరుస్తూ మునకలు వేస్తున్నారు. అప్పటికే రమణ ఇంకొందరు కుర్రోళ్ళూ దొరికిన వారికి చేయందిస్తూ ఒడ్డుకు తీసుకుపోతున్నారు. వారి తక్షణ స్పందన చూసి తేరుకున్న నేనూ కొందరికి చేయందించి ఒడ్డు వైపుకు ఈదాను. ఇంతలో కొందరు

పడవను తిరగ్గొట్టారు. దానిలోకి కొందరిని చేర్చాము. అప్పుడు గుర్తొచ్చాడు నాకు వీరాసామి. ఊగిసలాడుతున్న పడవంచు పట్టుకొని చుట్టూ చూసాను. దూరంగా అటూ, ఇటూ ఈదుతున్నాడు. నేను గట్టిగా, "వీరాసామి! ఇటూ... ఇటురా "అంటూ కేకేసాను. నన్ను చూసి,నావైపు ఈదసాగాడు. " రా.. రా.. త్వరగా... "అంటున్న నన్ను," బాబూ... బాబూ పండు మీ చేతికి దొరికాడా!"అని అరిచాడు. నేను ఈడ్చికొడుతున్న వానను చీల్చుకొని ఒడ్డు వైపు, పడవలోనూ చూసాను. ఎక్కడా పండూ కనబడలేదు. నా గుండె గుభేలుమంది.

పడవ నిలబెట్టడానికి శక్తి అంతా ఉపయోగిస్తున్న రమణను అడిగా! అతనూ తల అడ్డంగా ఊపాడు. అది చూసాడు.. . ఆశగా పడవవైపు వస్తున్న వీరాసామి!. "బాబూ. . . బాబూ. . నా పండు లేడు కదూ. . . !ఈ గంగమ్మ మింగేసింది కదూ. . . !" అంటూ బిగ్గరగా రోదించసాగాడు. నేను, "తొందరపడకు వీరాసామి! మన పండుకు ఏమీ కాదు. ముందు మీరు చెయ్యివ్వండి"! అంటూ అరిచా! చాలా దగ్గరగా ఉన్నాడు అతను. చేయిస్తే చాలు. అంతలోనే, "లేదు అయ్యోరూ! నేను అంతా వెతికా! ఈ వొళ్ళోనే కూర్చిబెట్టుకున్న నా బిడ్డ చేప పిల్లలా జారిపోయాడు. గోదారమ్మ తీసుకున్నది ఎనక్కి ఈయదు నాకు తెలుసు. చేతులారా నా బిడ్డను నేనే నీటిపాలు చేసా. నా కొడుక్కీ, కోడలికి కడుపుచిచ్చు పెట్టాను. ఈ ప్రాణం ఇంకెందుకు!" అంటూ. . . చేతులెత్తేసి మునిగాడు. ఉలిక్కిపడ్డ నేనూ, రమణా ఒకేసారి అతనికేసి దూకాము. అప్పటికే ఆలస్యం అయిపోయింది. అతని చేతులు చిక్కినట్టేచిక్కి శాశ్వతంగా నీటి సమాధిలోకి జారిపోయాయి!

కళ్లెదురుగా జరిగిన ఈ ప్రాణార్పణ నన్ను దెమ్మెరపోయేలా చేసింది. కొంతసేపు విలయతాండవం తర్వాత గాలీ, వాన నిమ్మళించింది. ఎలానో ఊరి ఒడ్డు చేరాము. కళ్లెదురుగానే, పన్నెండుమంది జల సమాధి అయ్యారు... నా చిట్టి నేస్తం పండుతూ సహా! గుండెలవిసేలా పండూ అమ్మనూ... ఊరి జనాన్నీ చూసి గుండెలు చెదిరిపోతాయి. రమణ వద్దన్నా విననందుకు నన్ను నేను శపించుకుంటూనే ఉన్నాను. ఆ తర్వాత సంఘటనలన్నీ... త్వరత్వరగా జరిగిపోయాయి. మీడియా రావడం, నాయకులు రావడం... వంతెన మంజూరు కావడం...! ఎలక్షన్స్ సమయమేమో పనులు చకచకానే జరిగిపోయాయి. కొన్ని దేహాలు ప్రాణాల్ని ఫణంగా పెట్టి వంతెనగా మారినట్టు అనిపించేది దానిపై నడిచినప్పుడల్లా!

ఈ వంతెన స్తంభాల కింద ఎక్కడో పండూ, వీరాసామి ఆత్మలు కడలాడుతున్నట్టు అనిపించేది. ఆ తర్వాత కొన్నిరోజులకే అక్కడి నుండి నాకు ట్రాన్స్ఫర్ అయ్యింది. ఒక విషాద శకలాన్ని గుండె మూలల్లో దాచుకొని మామూలు జీవితంలో పడ్డాను. ఇదిగో మరలా ఇలా ఈ వానలో శీనుని కలవడంతో. . .గుండెల్లో ఘనీభవించిన ఆ జ్ఞాపకం వరదై నన్ను దుఃఖంలో ముంచింది. గట్టిగా నిట్టూరుస్తూ. . . నాకు టీ అందించిన శీనుని చూస్తూ. . . "ఇంతకీ నువ్వీ ఊర్లో ఉన్నావేంటి"అని మరలా అడిగాను. ఒకసారి భారంగా నిట్టూర్చి,"ఏం చెప్పను అయ్యోరూ. . . ! పండూ అలా అయ్యి. . కనీసం వాడి శవమైనా దొరక్క పిచ్చిదైపోయింది మా ఇంటిది. రోజూ "పండూ" అని పిచ్చిగా అరుస్తూ. . . తిండీ తిప్పలూ మాని ఆ గోదారి గట్టునే తిరుగుతూ కుశించిపోయింది. తల్లి పేగు కదా బాబూ! దాన్ని ఓదార్చడం నా వల్ల కాకపోయేది. తండ్రి, కొడుకూ ఒకేసారి పోయి ఒంటరైన నేను ఇప్పుడు ఈమెను కూడా పోగొట్టుకోలేక . . . ఆ గాపకాల నుండి దూరంగా తీసుకొచ్చి బతికించుకోవాలని ఇక్కడకు తీసుకువచ్చాను. ఏదో పనిచేసుకుంటూ తనని కాపాడుకుంటున్నాను. కానీ మనో ఎద నుండి మాత్రం తేరుకునేలా చూడలేకపోతున్నాను. అదిగో రండి! ఆ గదిలో ఉంది చూద్దురు. . "అంటూ మెల్లగా తలుపు నెట్టాడు!

నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. ముద్దబంతి పువ్వులా ఉండే ఆమె వాడిన మల్లెలా మంచానికి అతుక్కుపోయింది. కళ్ళు గుంటలు పడి, నిస్తేజంగా పైకి చూస్తున్నాయి! అసలు ఆమెలో ప్రాణం ఉందా అని నేను అనుకొనే లోపు. . గాజుకళ్లను తిప్పి . . . శీనుని చూసి, "పండూని తీసుకువచ్చావా. . ?? అని ఆశగా గుమ్మంకేసి చూసి. . "పండూని తీసుకురాలేదు కదూ. . . " అంటూ ఒక్క ఉదుటున లేచి శీను మీద పడి విచక్షణా రహితంగా కొట్టసాగింది. ఆమె దెబ్బలను లక్ష్యపెట్టక, ఆమెను పొదివి పట్టుకొని సముదాయించసాగాడు. ఓపిక లేని ఆమె కొద్దిసేపటికి నిస్సత్తుగా అతనిపై వాలిపోయింది. ఆమెను మెల్లగా మంచంపై పడుకోబెట్టి, దుప్పటి కప్పి బయటకు వచ్చాడు శీను. ఆ దృశ్యం నాలో ఏదో విజ్ఞతల పొరల్ని తట్టి లేపుతుంటే చప్పున గదిలోంచి బయటకు వచ్చి కుర్చీలో కూలబడ్డాను. "ఇదంతా ఎలా భరిస్తున్నావు శీనూ. . . . " అన్నా ఎలాగో గొంతు పెగుల్చుకొని.

చిన్నగా నవ్వి అన్నాడు శీను,"ఆ తల్లి అనుభవిస్తున్న నరకం కన్నా . . . నేనేం ఎక్కువ అనుభవిస్తున్నాను బాబూ. . . ! అందరినీ వదులుకొనివచ్చి మనింటిపేరు నిలబెట్టేందుకు తన పేగును తెగ్గొట్టుకొని, రక్త మాంసాలూ దారబోసే తన తేగం ముందు మన బాధ ఏమిటిది బాబూ. . ! అయినా నేనే తన గుండె కోతను పంచుకోకపోతే ఇంకెవరు తనకు ఓదార్పు అవుతారు?? తనోరోజు మనిషి అవుతుంది. అప్పుడు తనే నాకు కన్నతల్లి అవుతుంది. అప్పటి వరకూ తను నా కంటిపాపే"

శీనూ ఒక్కోమాటా... ఒక్కో పిడుగై నా గుండెల్ని తాకింది. నా చదువు, సంస్కారాల్ని నిలబెట్టి దహనం చేసాయి! వరుసగా రెండోసారి పురిట్లోనే బిడ్డను పోగొట్టుకొని పుండైన దేహంతో ఆసుపత్రి మంచంపై పడివున్న నా స్నిగ్ధను... నాకు బిడ్డను ఇవ్వలేకపోయింది అని ఎలా నిర్దాక్షిణ్యంగా వదిలి వచ్చాను. నాకు తండ్రి హోదా ఇవ్వలేకపోతుందని ఎంత అసంబద్ధంగా ఆలోచించాను. తన చూపులు నా ఓదార్పు స్పర్శకై ఎంత తపిస్తున్నాయో... వేడుకోలు వానలై నన్నెలా చుట్టుకున్నాయో.... ఒక్కసారిగా గుండె వాగై పొంగి... తన సన్నిధివాకిలి చేరుకోవాలని పరిగెత్తింది. ఇంక అక్కడ ఒక్క క్షణం కూడా నిలవలేక... శీనుకి కూడా చెప్పకుండా... ప్రేమమేఘాన్నై వీధిలోకి పరుగుతీసాను. "అయ్యోరూ..." వెనకనుండి శీను పిలుపు వినిపిస్తున్నా ఆగక పరిగెత్తింది వివేకపు వర్షంలో తడిసిన నాహృది! ఈ వాన ఇక ఎప్పటికీ ఆగదు!

## తెలుగు కళా సమితి
## ఉగాది సంబరాల నివేదిక

తెలుగు కళా సమితి, న్యూజెర్సీ వారు ఏప్రిల్ 24, 2021 న ఉగాది వేడుకలు ఎంతో శోభాయమానంగా నిర్వహించారు. TFAS ప్రెసిడెంట్ శ్రీమతి జాగర్లమూడి శ్రీదేవిగారు, ఆహుతులకు ఆహ్వానం పలికి కార్యవర్గ బృందాన్ని అందరికీ పరిచయం చేశారు. ఈ ఉగాది మరియు శ్రీరామనవమి వేడుకలలో ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా పంచాంగ శ్రవణం, గరికపాటి నరసింహారావు గారి "ఉగాది విశిష్టత", "కుటుంబంలో యువత బాధ్యత" ప్రవచనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ప్రముఖ గాయకులు శ్రీమతి బెల్లంకొండ భారతి, శ్రీమతి చాగంటి సుపర్ణ , శ్రీ కొమ్మరాజు ప్రసాద్ గార్లు తమ గానంతో అందరినీ అలరించారు. ఈ ఉగాది సందర్భంగా, గత సంవత్సరం కీర్తిశేషులైన ప్రఖ్యాత గాయకులు శ్రీ ఎస్పీ బాలు మరియు ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి శ్రీమతి శోభా నాయుడు గార్లకు హృద్యమైన స్మృత్యాంజలి సమర్పించారు.

ఎప్పటిలాగే, తెలుగు కళా సమితి వారు, స్థానిక వర్ధమాన కళాకారులను ప్రోత్సాహించి, వారితో ప్రదర్శింపజేసిన సంప్రదాయ నృత్యాలు, వీనుల విందైన సంగీతం, మృదంగ వాద్యాలు, వసంతశోభను తలపించాయి. ఈ వేడుకలకు అనుకున్నదాని కంటే ఎంతో ఎక్కువ మంది రిజిస్టర్ చేసుకున్నారు. ఈ కార్యక్రమం యూట్యూబ్ లోనే కాకుండా Sunrise TV లో కూడా ప్రసారం ఇవ్వడం జరిగింది.

కార్యవర్గ బృందం శ్రీమతి జాగర్లమూడి శ్రీదేవి, శ్రీమతి యలమంచిలి బిందు, శ్రీ అన్నదానం రవి, శ్రీ చెరువు శ్రీనివాస్, శ్రీమతి దాసరి అనూరాధ, శ్రీమతి గండి జ్యోతి, శ్రీమతి పారా అనూరాధ గార్లు ఈ కార్యక్రమ పర్యవేక్షణలో వెన్నుదన్నుగా నిలిచి, వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. చివరగా కార్యదర్శి శ్రీమతి యలమంచిలి బిందు గారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, దాతలకు, మరియు కార్యవర్గ బృందానికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇలా తెలుగు కళా సమితి వారు నిర్వహించిన ప్లవ నామ సంవత్సర ఉగాది వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.

---

## Telugu Fine Arts Society
## Trimurthy Day Celebrations Report

Trimurthy day is an annual flagship Carnatic musical program performed by teachers and their students from New Jersey on March 28th, 2021. Trimurthy Day is celebrated as a tribute to the three greatest composers of Carnatic music Saint Thyagaraja, Sri Muthuswami Deekshitar and Sri Syama Sastry. Telugu Fine Arts Society board of trustees are proud to host this event under the guidance of Smt Simanthini Kauta and Smt. Prabha Raghunathan as the Trimurthy day coordinators and the leadership of president Sreedevi Jarglamudi and cultural chair Anuradha Para.

Unlike the previous years, this event was conducted online bringing together some of the best carnatic teachers to a virtual stage. IT chair, Anuradha Dasari was instrumental in liasioning live streaming with Youtube TFAS media and external partners Mana TV and NRI streams. The program was well attended with over 1000 views within the first 24 hours. A bright spot to conducting this program virtually meant viewership came from across the world. Even during a pandemic when families had to stay distant, fine arts provided glimmers of hope to the community by bringing all of us closer together.

Once again thanks to our entire executive committee members Bindu Yalamanchili, Jyothi Gandi, Anuradha Para, Anuradha Dasari, Srinivas Cheruvu, Ravi Annadanam for a well executed event.

Finally a big shout out to the grand sponsors, Help Foundation, Polepalle Foundation, and Metlife.

# నేను జీవిస్తూనే ఉండాలి ...

**రాధారాణి పూజారి**

జీవితానికి సరిపడా డబ్బు మాత్రమే నేను సంపాదించాలి ..
కానీ సంపాదించిన పేరు మాత్రం వెంట నిలవాలి ...
మర్రి చెట్టు నీడలా పెద్దల చేయి తలపై నిలవాలి ..
పర్ణకుటీరం లాంటి పొదరిల్లు కట్టుకోవాలి ...
నా యువరాణులతో జీవితం సాఫీగా సాగిపోవాలి ..
పదిమందికి పనికొచ్చే పనులను చేయగలగాలి ..
నా జీవిత గడియారం లో ముళ్ళు పన్నెండుకి చేరే వేళ..
నేను వీడ్కోలు తీసుకొని సంధ్య ఒడిలోకి ఒరిగే వేళ..
మరో ఉషోదయం లోకి అడుగిడాలి ..
ఎవరి జీవనానికైన ఒక బహుమానంగా మిగలాలి ..
నా మరణ శయ్య వేరొకరికి జీవన నావలా మారాలి ...
నా దేహం ఒక ధర్మశాల గా నిలవాలి ..
పసిపాప బోసి నవ్వుని, సూర్యోదయ మెరుగని
అతివ కన్నుల్లో ప్రేమ చూడలేని
కబోది కళ్ళల్లో ఇమిడి పోయి నేను లోకాన్ని చూడాలి ...
వేదన, వ్యధ తప్ప మరొకటి ఎరుగని ఒక హృదయానికి
నా గుండె వసంతాల చిగురుటాకుల సవ్వడి వినిపించాలి ..
మృత్యువుకి చేరువైన ఒక యువకుని జీవితానికి
నా రుధిరం, నాలోని ప్రతి కణం తను తన మనవడిని
చూసేంతవరకు తోడుగా నిలవాలి ...
డయాలిసిస్ కోసం మెషిన్ల ఆసరాతో సాగుతున్న ఒక జీవికి
నా కిడ్నీలు జీవితాన్ని అందించాలి ...
నా ఎముకలు, నరాలు, కణాలు ప్రతిది ఉపయోగించబడాలి ..
ఒక మూగవాడు గొంతెత్తి అరవగలగాలి..
ఒక చెవిటి వాడు వాన చినుకల సవ్వడి వినగలగాలి ..
నన్ను దహించిన బూడిద ఎరువుగా వాడబడాలి ..
ఆ ఎరువుతో పెరిగిన వెదురు కుంచెగా మారాలి
గుర్తు తెలియని చిత్రకారుని రమ్య చిత్రానికి ఆకృతి నివ్వాలి ..
నాదైన ప్రతిది ఇతరులకు ఉపయోగపడాలి ..
అపరిచితుల దేహాలలో జీవం పోసుకొని నేను జీవిస్తూనే ఉండాలి ..

# అమ్మా నన్ను క్షమించు

**చొక్కర తాతా రావు**

“వెనక ముందు చూసుకుని ఖర్చు పెట్టాలి. ఏది అవసరమో ఏది కాదో తెలుసుకోవాలి. ఈకాలం పిల్లలకు చెప్పలేకపోతున్నాం" కోడల్ని ఉద్దేశించి అంది విశాలాక్షి.

"కొత్తగా ఏది కొన్నా మీరు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటారు. కాపురానికి వచ్చిన నుంచి చూస్తున్నాను. నామాటంటే మీకు పడట్లేదు” అత్తగారికి కౌంటరిచ్చింది సుజాత.

"నువ్వు కొన్నావని కాదు నాబాధ. అవసరాన్ని బట్టి కొనమంటున్నాను. ఒక్కడి కష్టంతో ఇల్లు నెట్టుకురావాలి. ఆవిషయం గుర్తుంచుకోమంటున్నాను" కోడలికి సూచించింది విశాలాక్షి.

"దుబారా ఖర్చు నేనేం చేయటం లేదు. దోసిళ్ళతో డబ్బు తీసుకుని వీధుల్లో పారబోయట్లేదు" కోడలి మాటల్లోని వ్యంగ్యం విశాలాక్షి పసిగట్టింది.

“మొన్నటికి మొన్న ఐదువేలు పెట్టి మనవడికోసం బ్యాటరీ కారు కొనిపించావు. పిల్లాడికి ఆవస్తువు కొన్నావని నిన్ను తప్పు పట్టటంలేదు. పిల్లలు ఆడుకొనేందుకు బొమ్మలు, ఆటవస్తువులు కొనాలి. తప్పులేదు. ఇంటినిండా ఆటవస్తువులు ఉన్నప్పుడు ఆకారు కొనడం అవసరమా అంటున్నాను!" కోడల్ని మరోసారి తప్పు పట్టింది విశాలాక్షి.

"ఎప్పుడు నీదృష్టంతా నామీద నాకొడుకు మీదే ఉంటుంది. అంతకన్న మీకు వేరే పనుండదు" విశాలాక్షి వైపు చుర చుర చూసింది సుజాత.

"తాతలు కూడబెట్టిన ఆస్థులేవీ ఇక్కడ లేవు. రూపాయి రూపాయి పొదుపుగా వాడుకుంటే చివర్లో నాలుగు రాళ్ళు కళ్ళజూడొచ్చు. అదీ నాతాపత్రయం. నామాటలు నీకు చాదస్తంలా అనిపిస్తే నీఇష్టం" ఆనాలుగు మాటలూ మాట్లాడేసి అక్కడనుండి తన గదిలోకి వెళ్ళిపాయింది విశాలాక్షి.

అత్తగారు ఏంచెప్పినా తన మంచికే అని ఏనాడూ అనుకోదు సుజాత. ఆఇంట్లో తన మాటే నెగ్గాలని మొదట్నుంచి ఒక పట్టుదల ఏర్పరచుకుంది.

“ఏంటి అదోలా ఉన్నావ్. అత్తాకోడల్లు మళ్ళీ మాటామాట అనుకున్నారా?" అప్పుడే ఆఫీసునుంచి వచ్చిన కిరణ్ సుజాతను అడిగాడు. "మీఅమ్మగారికి మరో పని ఉంటేకద. ఎప్పుడు నన్ను ఆడిపోసుకోవడమే ఆమె పని" చెప్పింది సుజాత.

"మళ్ళీ కానిపని ఏదో చేసావన్నమాట. అది మాఅమ్మకు నచ్చలేదు అంతేనా!" అడిగాడు కిరణ్. “మీరు మీఅమ్మగారికే వంతపాడతారు. నామాట ఎప్పుడు విన్నారు గనక" బుంగమూతి పెట్టింది సుజాత. "అసలేం జరిగింది?" ఆరా తీశాడు.

“ఐదువేలు పెట్టి మన సంజయ్ కి బ్యాటరీ కారు కొన్నామని నామీద ఆవిడకి కోపం!" కిరణ్ కి కాఫీ ఇస్తూ అంది సుజాత. "మా అమ్మ అన్నదాంట్లో తప్పేముంది. అప్పటికీ నేను చెబుతూనే ఉన్నాను. ఇంట్లో అన్నిరకాల బొమ్మలతోపాటు కారుకూడా ఉంది. మళ్ళీ ఆ బ్యాటరీ కారు కొనడం అవసరమా? నువ్వెప్పుడు నామాట విన్నావు గనక" భార్యను వెనకేసుకురాకపోగా ఆమె మొహం మీదే కోపపడ్డాడు కిరణ్.

"అవునులే, నువ్వు ఆ అమ్మ కొడుకువే కద. మీరూ మీరు ఒకటే. నేను మధ్యలో వచ్చినదాన్ని, నామాట ఎవరు వింటారు" తనని తానే నిందించుకుంది సుజాత. "అదికాదు సుజీ. అమ్మ ఏది చెప్పినా మన మంచికే. వింటే పోలా" చెప్పాడు కిరణ్.

"మీరు ఎన్నయినా చెప్పండి, ఆవిడ నేను ఒకేఇంట్లో ఉండలేం" కరాఖండిగా చెప్పింది సుజాత. “ఇప్పుడు నన్నేం చేయమంటావో చెప్పు!" భార్యవైపు చూస్తూ అడిగాడు. "నేను చెప్పినట్టు చేస్తానంటే ఓవిషయం మీతో చెబుతాను. లేదంటే బాబును తీసుకుని మా పుట్టింటికి వెళ్ళిపోతాను" ఆమె మాటల్లో ఒకలాంటి బెదిరింపు కనిపించింది. "సరే, అదేంటో చెప్పు" తలాడించాడు కిరణ్.

“ఎప్పటినుంచో మీఅమ్మగారు తీర్ధయాత్రకు తీసుకువెళ్ళమని అడుగుతున్నారు కద. ఆవంకన ఆమెను కాశీ తీసుకుని వెళ్ళి అక్కడే ఏదో గుడి దగ్గర వదిలేసి వచ్చేయండి. ఆమె పీడ మనకి వదులుతుంది" చెప్పింది సుజాత.

"ఇదా నీఆలోచన. ఎంత దుర్మార్గమైన ఆలోచన! ఎంత రాక్షసంగా ఆలోచిస్తున్నావో తెలుసా!" ఉక్రోషంతో అన్నాడు కిరణ్. “ఇంతకన్న గొప్ప ఆలోచన నాబుర్రకి తట్టలేదు. ఇలా అయితే మనమీద ఎవరికీ అనుమానం రాదు. తీర్థయాత్రలో తప్పిపోయినట్టు జనాన్ని నమ్మించేయొచ్చు"

తన పధకం చెప్పింది సుజాత.

కిరణ్ కి ఆరాత్రంతా నిద్రపట్టలేదు. ఏవేవో ఆలోచనలు మనసును తొలిచేస్తున్నాయి. సుజాత ఎంత క్రూరంగా ఆలోచిస్తుందో తలచుకుంటేనే భయంగా ఉంది. ఆమె చెప్పినట్టు చేయకపోతే సంజయ్ ని తీసుకుని నిజంగానే పుట్టింటికి వెళ్ళిపోతుంది. సుజాతకి పట్టింపు ఎక్కువ. తను అనుకున్నదే జరగాలనే మొండి పట్టుదల సుజాత రక్తం నిండా ఉంది.

"అటు భార్య కొడుకు, ఇటు తల్లి... ఎవరివైపు మొగ్గు చూపాలో ఒక పట్టాన తేల్చుకోలేకపోతున్నాడు కిరణ్. ఆరాత్రంతా మనసులో సంఘర్షణపడి చివరకు ఒక నిర్ణయానికి వచ్చాడు కిరణ్.

“రాత్రి ఒంట్లో నలతగా ఉందన్నావు, ఇప్పుడెలా ఉంది?" కొడుకు తల నిమురుతూ ఆడిగింది విశాలాక్షి. "ఇప్పుడు...బాగానే ఉంది" తల్లి ఒడిలో తలదాచుకుని వెక్కి వెక్కి ఏడ్చాడు కిరణ్.

"ఏమయిందిరా, కోడలు నువ్వు రాత్రి ఏమైనా గొడవ పడ్డారా?" కొడుకు మొహంలోకి చూస్తూ అడిగింది విశాలాక్షి. "అలాంటిదేమీ లేదు" చెప్పాడు కిరణ్. తల్లి మొహంలోకి ఎందుకో సూటిగా చూడలేకపోతున్నాడు కిరణ్. రాత్రినుండి ఏదో అపరాధ భావం కిరణ్ ని వెంటాడుతోంది.

మరునాడు అందరి భోజనాలు అయ్యాక కిరణ్ తల్లితో ఇలా

అన్నాడు. "అమ్మా!ఎప్పట్నుంచో కాశీకి వెళ్దామంటున్నావు కద. మరో వారం రోజుల్లో మనం కాశీకి బయలుదేరుదాం". కాశీ అన్న మాట వినబడగానే విశాలాక్షి మొహం ఆనందంతో నిండిపోయింది.

"కాశీకి నేను వస్తాను నానమ్మా!" నానమ్మకి దగ్గరగా వచ్చి అన్నాడు సంజయ్. "ఈసారికి నానమ్మ, నాన్న వెళ్తారు. మరోసారి మనమంతా కలిసి మళ్ళీ వెళ్దాం" అంది సుజాత. "అలాగే" అంటూ సంజయ్ తల ఊపాడు.

కిరణ్ కి ఈవారం రోజులు భారంగా గడిచాయి. మిగతా రోజులకన్నా తల్లిని ఇంకా బాగా చూసుకుంటున్నాడు కిరణ్. ఏది అడిగినా అడక్కపోయినా ఆమె గదికి దగ్గరలోనే తచ్చాడుతున్నాడు. కొడుకు అలా కళ్ళముందే అస్తమాను తిరుగుతుంటే విశాలాక్షికి కాస్త వింతగా తోచింది.

"అమ్మా ఏమైనా కావాలా?" మధ్య మధ్యలో గదిలోకి వస్తూ తల్లిని అడుగుతుంటే ఆమె కలగజేసుకుని "ఇవాళ కొత్తగా ప్రవర్తిస్తున్నావేంటి!" కిరణ్ ని అడిగింది తల్లి. తల్లికి ఏం సమాధానం చెప్పాలో కిరణ్ కి ఆసమయంలో తెలియలేదు.

"అవును... కాశీ వెళ్ళినప్పుడు కద నువ్వు సెలవు పెట్టాల్సింది. వారం రోజులు ముందే ఎందుకు సెలవు పెట్టావ్?" కొడుకుని అడిగింది విశాలాక్షి. "కారణమంటూ ఏమీలేదు, రెస్ట్ తీసుకుందామని..." చెప్పాడు కిరణ్. "వెళ్ళి రెస్ట్ తీసుకోక ఇలా నాగది చుట్టూరా ఎందుకు తిరుగుతావు!" తన కదలికలు తల్లి గమనిస్తుందని తెలుసుకొని అక్కడనుండి పక్క గదిలోకి వెళ్ళిపోయాడు కిరణ్..

"అత్తయ్యగారు రేపే మీప్రయాణం. బట్టలతోపాటు ఏమేమి కావాలో బ్యాగులో తీరిగ్గా సర్దుకోండి" అత్తయ్య గదిలోకి వస్తూ అంది సుజాత. "బ్యాగు సర్దుకోవడం ఎంతసేపు! పదిరోజుల ప్రయాణానికి ఓ పది చీరలు పెడితే సరిపోతుంది" బదులిచ్చింది విశాలాక్షి.

"బ్యాగులో ఇంకో నాలుగు చీరలు అదనంగా వేయండి. ఏమో ఏసమయం ఎలా ఉంటుందో ఎవరికి తెలుసు" ఆమె మాటల్లో ఏదో లోతైన భావన కనపడుతోంది. అదేంటో విశాలాక్షికి అర్ధం కావట్లేదు. ఒక వారం రోజులుగా ఆఇంట్లో విశాలాక్షికి వినపడని గూడుపుఠాణి ఏదో జరుగుతోంది. అది ఆమె గ్రహించలేకపోతోంది.

"అత్తయ్యగారు జాగ్రత్తగా వెళ్ళండి" బోగీలోకి వెళ్తున్న విశాలాక్షితో అంది సుజాత. "వెళ్ళండికాదు, వెళ్ళిరండి అనాలి" సీట్లో కూర్చుంటూ అంది విశాలాక్షి. "కాశీలో దిగాక ఫోన్ చేయండి" అంటూ సుజాత కిరణ్ తో చెబుతుండగానే ఇఁతలో ట్రయిన్ కదిలింది. కాశీలో ఏం జరగబోతుందో ముందుగానే మనసులో ఊహించుకుంటూ రైల్వేస్టేషన్ నుండి ఇంటిముఖం పట్టింది సుజాత.

"ట్రయిన్ లో వెళ్తున్నాడే గాని కిరణ్ మనసంతా తల్లిమీదే ఉంది. ఏసీ బోగీలో బెర్త్ మీద నిశ్చింతగా నిద్రపోతోంది విశాలాక్షి. ఎదురు బెర్తులో ఉన్న కిరణ్ నిద్రపోతున్న తల్లి వైపే చూస్తున్నాడు. ఎంత ప్రయత్నించినా కిరణ్ కి నిద్ర పట్టట్లేదు. ఏసీలో ఉన్నా కిరణ్ ఒళ్ళంతా చెమటలు పట్టాయి. ఏదో దిగులు, కనిపించని ఆందోళన కిరణ్ ని పట్టిపీడిస్తోంది. చెప్పుకోలేని బాధ, దిగమింగుకోలేని దుఃఖం కిరణ్ ని ఆవరించాయి.

"ఏంట్రా అలా చూస్తున్నావ్! నువ్వు ఇంకా నిద్రపోలేదా?" కొడుకు వైపు చూస్తూ అంది.

"నిద్ర రావట్లేదమ్మ. అందుకే రెప్పలు విప్పి నిన్నే చూస్తున్నాను" తల్లిమీద ప్రేమ కిరణ్ కి ఒక్కసారిగా పెరిగింది.

"సుజాత మంచిది కాదు. నిన్ను నన్ను వేరుచేయాలని చూస్తోంది" తల్లిప్రేమ కిరణ్ తో ఆమాటలు అనిపించాయి. "నాకంతా తెలుసురా. తల్లిగా నువ్వు నన్ను గుర్తిస్తే చాలు" ఆరాత్రిలో ఆమె కళ్ళు ఉన్నట్టుండి ఆర్ధమయ్యాయి. తల్లిపట్ల తను తప్పు చేస్తున్నానన్న ఫీలింగ్ కిరణ్ ని వేదిస్తోంది.

"చాలా పొద్దుపోయింది,ఇక వెళ్ళి పడుకో" కొడుకుకేసి చూస్తూ నిద్రలోకి జారుకుంది విశాలాక్షి. ఎంత ప్రయత్నించినా కిరణ్ కి నిద్ర పట్టట్లేదు. అమ్మ తలపులతోనే ఆరాత్రంతా గడిచిపోయింది.

వారణాసి రైల్వేస్టేషన్ లో దిగి ఆటోలో తల్లితోపాటు సరాసరి గంగానదికి బయలుదేరాడు కిరణ్. హరిశ్చంద్ర ఘాట్లో స్నానం చేసి కాశీవిశ్వేశ్వరుని దర్శించుకున్నారు. 'కాశీలో ఏలోటు రానివ్వకుండా నాతల్లిని నువ్వే కాపాడాలి తండ్రీ!' కాశీవిశ్వేశ్వరున్ని మనసులో మొక్కుకున్నాడు కిరణ్.

ఆతర్వాత తల్లిని వెంటబెట్టుకుని దగ్గర్లో ఉన్న కాశీవిశాలాక్షి గుడికి వెళ్ళాడు కిరణ్. ఏపాపమూ తెలియని తనతల్లి ఆగర్భగుడిలో కాశీవిశాలాక్షిలా కనబడింది కిరణ్ కంటికి. 'అలాంటి దేవతను దేవుని సాక్షిగా తను మోసం చేస్తున్నాడా?' కిరణ్ లో ఏదో భయం పట్టుకుంది.

'సమయం లేదు. వెంట వెంటనే అన్ని గుళ్ళు దర్శనాలు జరిగిపోవాలి' అనుకుని, ఆవెంటనే అక్కడకి దగ్గరలో ఉన్న కాశీఅన్నపూర్ణ గుడికి ఇరుకు ఇరుకు సందుల్లోంచి తల్లిని తీసుకుని నడుస్తూ వెళ్ళాడు కిరణ్. ఆగుడిలో కాశీ అన్నపూర్ణలా తనతల్లి ప్రశాంతంగా కనబడింది. ఆతల్లి అమాయక వదనాన్ని చూసి కన్నీళ్ళు బయటకు రానీయకుండా మనసులోనే ఏడ్చేశాడు కిరణ్. కిరణ్ ఒళ్ళు పూర్తిగా చెమటతో తడిసిపోయింది.

"ఏంట్రా అలా తడిసిపోయావు. దేవుని సన్నిధిలో ఇలా ఉన్నావంటే నీలో ఏదో భయం వెంటాడుతోంది. అదేంటో నాతో చెప్పు. నీతప్పుని దేవుని ముందు నాతప్పుగా వేడుకుంటాను" చెప్పింది విశాలాక్షి. "ఏమీలేదు ఏమీలేదు" అంటూ తనలో తనే దహించుకు పోతున్నాడు కిరణ్. ఆమంటల్లో తను మాడి పోతున్నంత భయమేసింది కిరణ్ కి.

దర్శనమయిపోయాక ఇద్దరు అదే గుడిలో ఆలయ నిర్వాహకులు ఉచితంగా పెట్టిన భోజనాలు చేశారు. భోజనం చేస్తున్నంతసేపు కిరణ్ తల్లి వైపే చూస్తున్నాడు. "ఇంకాస్త అన్నం పెట్టుకో"మని తల్లితో అన్నాడు. "ఈరోజుకి ఈభోజనం చాలు, రేపు భోజనం ఎక్కడో?" తల్లిమాటల్లో ఏదో వేదాంతధ్వని వినిపించింది. 'తన మనసులో మాట తల్లి గ్రహించలేదు కద' కిరణ్ మదిలో ఏదో అలజడి మొదలయింది

భోజనాలయ్యాక మళ్ళీ కాశీవిశ్వేశ్వరుని ఆలయం దగ్గరకొచ్చి వరండా మీద కూర్చున్నారు విశాలాక్షి, కిరణ్. పర్సులోంచి కొంత డబ్బుతీసి తల్లి చేతిలో పెట్టాడు కిరణ్. "ఇంత డబ్బు నాకెందుకిస్తున్నట్టు, నువ్వు ఉన్నావుకద!" తల్లిలో ఏదో అనుమానం పొడచూపింది.

"కాశీలో దొంగల భయం ఎక్కువ. నాఒక్కడి దగ్గరే డబ్బంతా ఉండడం కన్న ఇద్దరి చేతుల్లో డబ్బుంటే మంచిదని నీకిచ్చాను" ఆమాటలు విని విశాలాక్షి కాస్త ఊపిరి పీల్చుకుంది. ఏతల్లీ కన్నకొడుకును కసాయివాడిగా చూడదు.

లోపల పట్టరాని దుఃఖంతో కిరణ్ బాధపడుతున్నాడు. ఆదుఃఖాన్ని భరించలేక ఒక్కసారిగా బయటకు కక్కేసాడు. కిరణ్ తల్లిముందు బోరున ఏడుస్తున్నాడు.

"కొద్ది రోజుల్నుంచి చూస్తున్నాను నీలో నువ్వే బాధపడుతున్నావు. ఎంత అడిగినా బయటకు ఏమీ చెప్పవు. అంత భరించలేని బాధ నీకేమొచ్చింది. ఈతల్లితో కూడా చెప్పుకోలేనిదా నీకష్టం" తల్లి కళ్ళుకూడా తడిపేశాడు కిరణ్.

తల్లిని తదేకంగా చూస్తూ గుండె దిటవు చేసుకున్నాడు కిరణ్. మరి కొద్ది నిముషాల్లో తను ఆచోటునుంచి వెళ్ళిపోబోతున్నాడు. తల్లినుంచి శాశ్వతంగా దూరమయ్యేందుకు కిరణ్ మానసికంగా తయారవుతున్నాడు.

కిరణ్ లేచాడు. తల్లికూడా లేచింది. తల్లిని మళ్ళీ అక్కడే కూర్చోబెట్టాడు. తల్లి కళ్ళల్లోకి చూడాలంటే ఇప్పుడు నిజంగానే కిరణ్ భయపడుతున్నాడు. ఏదో పేగుబంధం వాళ్ళిద్దరి మధ్య కాసేపు అటు ఇటు తిరిగింది. ఆ బంధాన్ని కూడా తెంచుకుని నిటారుగా నిలబడ్డాడు కిరణ్. కిరణ్ అక్కడనుంచి కదలడానికి ధైర్యం చాలట్లేదు. అయినా ప్రయత్నిస్తున్నాడు. గుండె చిక్కబట్టుకుని ధైర్యాన్ని కూడగట్టుకుంటున్నాడు.

"ఇంకా మనం చాలా ప్రదేశాలు తిరగాలి. గుళ్ళూ గోపురాలు చూడాలి. కాశీలో ఈరాత్రి బస చేయడానికి సత్రం దొరుకుతుందేమో చూసి వస్తాను. నువ్విక్కడే ఉండు. ఎక్కడికీ వెళ్ళొద్దు. పొరపాటున నువ్వు బయటకు వెళ్తే నిన్ను పట్టుకోవడం నావల్లకాదు" తల్లికి ధైర్యం చెప్పి అక్కడనుండి బయలుదేరాడు కిరణ్. వెళ్తూ వెళ్తూ ఒకసారి వెనక్కి తిరిగి తల్లివంక జాలిగా చూసి నడక సాగించాడు. కొడుకు వెళ్ళిన వైపు దీనవదనంతో చూస్తూ అక్కడే కూర్చుంది విశాలాక్షి.

గుడి దాటి కొంతదూరం వెళ్ళాక ఓమలుపులో రోడ్డు పక్కనున్న చెట్టు కింద ఆగి ముఖాన్ని చేతుల్లో దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చాడు కిరణ్. తల్లి తననుండి దూరమవుతుందనే బాధ కిరణ్ ని వెంటాడుతోంది. అటు ముందుకు సాగలేక ఇటు వెనక్కి వెళ్ళలేక మధ్యలో అంతర్మధనంలో పడ్డాడు కిరణ్.

వారణాసిలో మళ్ళీ రైలు ఎక్కింది మొదలు ఇంటికొచ్చేదాక పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టుకోలేదు కిరణ్. "వచ్చేశారా!అక్కడ మీఅమ్మను వదలి వచ్చేశారా! హమ్మయ్య ఆవిడ పీడ విరగడయ్యింది" భార్య మాటలు ఆక్షణంలో కిరణ్ ని పిచ్చెక్కించాయి. "ఒసేయ్ రాక్షసీ మనుషుల్లో నీవు తప్పి పుట్టావే. నీపాపంలో నేనూ భాగమయ్యాను. నాతల్లిని నడిరోడ్డుమీద నిలబెట్టావు. రేపు మీనాన్నొచ్చి మాఅక్క ఎక్కడ అని అడిగితే ఏం సమాధానం చెబుతావ్!" గొంతు పెంచి భార్యమీద విరుచుకు పడ్డాడు కిరణ్. "కాశీలో మీ అమ్మగారు, అదే మా అత్తగారు తప్పిపోయారని చెబుతాను" వ్యంగ్యంగా అంది సుజాత.

సుజాత నాన్న వెంకటరావు, విశాలాక్షి స్వయాన అక్కాతమ్ముళ్ళు. బంధం ఉన్నచోటనే అత్తగారికి సుజాత అంత పెద్ద శిక్ష వేసిందంటే కిరణ్ సుజాత చేతిలో కీలుబొమ్మగా మారాడని వేరే చెప్పాలా.

కాశీ వెళ్ళొచ్చిన్నుంచి కిరణ్ సుజాతతో ముభావంగానే ఉంటున్నాడు. మొదటి రోజయితే భోజనమే సహించలేదు. అనుక్షణం కిరణ్ కి తల్లే గుర్తొస్తోంది. కాశీలో ఆగుడిదగ్గర ఆమె ఎన్ని కష్టాలు పడుతుందో అని మధనపడ్డాడు. కొడుకుని ఒడిలోకి తీసుకుని మౌనమునిలా ఉండిపోయాడు కిరణ్.

సాయంత్రమనగా వెళ్ళిన కొడుకు తిరిగి రాకపోయేసరికి ఆరాత్రంతా ఎడారిలో గడిపినట్టు గుడి మెట్లమీద చీకట్లోనే మగ్గిపోయింది విశాలాక్షి. మరునాడు కూడా కొడుకు జాడ లేకపోయేసరికి మనసులో ఏదో కీడు శంకించింది విశాలాక్షికి. కొడుక్కి జరగరానిదేదో జరిగిందేమోనని ఒకటే ఆందోళన పడుతోంది. చేతిలో డబ్బులున్నా ఏమీ తినలేని నిస్సహాయస్థితి. ఎటు వెళ్ళాలో ఏమిచేయాలో కాళ్ళూచేతులు ఆడలేని పరిస్థితి.

"కాశీయాత్ర ఎలాజరిగింది అల్లుడు!" అప్పుడే ఇంట్లోకి వస్తూ అడిగాడు వెంకటరావు. "బాగానే జరిగిందట నాన్నా" చెప్పింది సుజాత. "అక్కయ్య ఎక్కడ?" అడిగాడు వెంకటరావు. ఆప్రశ్నకి వాళ్ళిద్దరి నుంచి వెంటనే సమాధానం రాకపోయేసరికి "అక్కయ్య ఎక్కడని అడుగుతుంటే అలా మొహాలు చూసుకుంటారేంటి?" సీరియస్ గా అడిగాడు వెంకటరావు.

"అత్తయ్యగారు కాశీలో తప్పిపోయారట నాన్నా" లేని ఏడుపు నటిస్తూ చెప్పింది సుజాత. "తప్పిపోయిందా? అదెలా జరిగింది?" ఆశ్చర్యపోయాడు వెంకటరావు. "గుడి బయట జనం కిక్కిరిసిపోయి ఉన్నారట. ఆగుంపులో ఎక్కడో ఆవిడ కలిసిపోయారట!" "వెతికే ప్రయత్నం చేయలేదా అల్లుడుగారు!" అడిగాడు వెంకటరావు. "అత్తయ్యగారి కోసం మీఅల్లుడుగారు తిరగని చోటులేదు నాన్నా! వెతికి వెతికి చివరకు నిరాశతో ఇంటికి తిరిగొచ్చేశారు" చెప్పింది సుజాత.

'ఎంత బాగా అబద్ధం చెబుతోంది. ఇలాంటివాళ్ళు ఈదేశంలో ఉండబట్టే కుటుంబాలు కూలిపోతున్నాయి' ఈవిషయం మామయ్యగారితో చెప్పేద్దామా అని గొంతుదాక వచ్చిన మాటలను బలవంతంగా ఆపుకున్నాడు కిరణ్. అక్కయ్య తప్పిపోయిందన్న బాధ తట్టుకోలేక అక్కడనుండి అన్యమనస్కంగా ఇంటికి బయలుదేరాడు వెంకటరావు.

అత్తగారి పెత్తనం ఇంట్లో లేకపోయేసరికి సుజాత ఆలోచనలకు హద్దుల్లేవు. బజార్లో కనిపించే వస్తువులు తెల్లారేటప్పటికి ఇంట్లో వచ్చిపడుతున్నాయి. ఇప్పుడు ఆఇంట్లో ఆమె చెప్పిందే వేదం.

ఒకరోజు తన బంధువు హాస్పటల్ లో ఉన్నారని తెలిసి భార్య,

కొడుకు రవితో కలిసి బైక్ లో బయలుదేరాడు కిరణ్. హాస్పటల్ లో ఉన్న బంధువుని పరామర్శించి తిరిగి ఇంటికి వస్తున్నప్పుడు మధ్యలో బైక్ యాక్సిడెంటుకి గురయ్యింది. వెనకనుంచి వస్తున్న లారీ బైక్ ని ఢీకొట్టింది. ఆప్రమాదంలో సుజాత అక్కడికక్కడే మరణించింది. కిరణ్ కి, రవికి చిన్న చిన్న గాయాలై ప్రమాదంనుండి బయటపడ్డారు.

ప్రమాదవార్త తెలియగానే హుటాహుటిన హాస్పటల్ కి చేరుకున్నాడు వెంకటరావు.

కేసు నమోదుచేసి సుజాత శవానికి పోస్టుమార్టం జరిపి శవాన్ని కిరణ్ కి అప్పగించారు పోలీసులు. సుజాత అంత్యక్రియలు, దశదిన కార్యక్రమాలు అన్నీ దగ్గరుండి జరిపించాడు వెంకటరావు.

"కాశీలో మాఅమ్మ తప్పిపోలేదు మామయ్య!" ఆమాటలు వెంకటరావుకి వింతగా వినిపించాయి. "అయితే మాఅక్క ఇప్పుడు ఎక్కడుంది?" ఆశ్చర్యపోయాడు వెంకటరావు. "కాశీలోనే ఉంది" కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ చెప్పాడు కిరణ్. "కాశీలో లేదన్నావ్!" కిరణ్ ఏంచెబుతున్నాడో వెంకటరావుకి అర్ధం కావట్లేదు. "మీఅమ్మతో నేను వేగలేను, కాశీలో వదిలి రమ్మని నన్ను కాశీ పంపించింది మీకూతురు" కిరణ్ మాటలు విన్న వెంకటరావుకి తల దిమ్మెక్కిపోయింది.

"పాపాత్మురాలు! అందుకే ఆరాక్షసి యాక్సిడెంటులో పోయింది. ఆశిక్ష దానికి సరైనదే. అత్తగారిమీద అంత ద్వేషమా దానికి!" ఈలోకంలోలేని కూతురు మీద ద్వేషం పెంచుకున్నాడు. "రవిని మాఇంటిదగ్గర ఉంచి ఈరాత్రికే మనం కాశీ వెళ్దాం" కిరణ్ తో చెప్పాడు వెంకటరావు.

కాశీలో దిగి హుటాహుటిన ఆటోలో కాశీవిశ్వేశ్వరుని గుడికి వెళ్ళారు కిరణ్, వెంకటరావు. దూరాన్నుంచి చూసిన కిరణ్ కి గుడి మెట్లమీద తల్లి రూపం లీలగా కనిపించింది. పరుగు పరుగున వెళ్ళి "అమ్మా" అంటూ తల్లిని చుట్టేశాడు కిరణ్. ఈనెలరోజులకే ఆమె చిక్కి శల్యమయింది. ఏమీచేయలేని పరిస్థితిలో గుడి మెట్లమీద తనతల్లి దీనంగా దానం చేయమని అందర్నీ యాచిస్తోంది. ఆహృదయవిదారక దృశ్యాన్ని తలచుకుని చలించిపోయాడు కిరణ్.

"అక్కా" అంటూ విశాలాక్షి చేతులు పట్టుకుని బావురుమన్నాడు వెంకటరావు. ఆమెను ఆస్థితిలో చూస్తానని వెంకటరావు ఎప్పుడూ అనుకోలేదు. అపరిచితుల్ని చూసినట్టు వాళ్ళవైపు చూసింది విశాలాక్షి.

కొంతసేపటికి తేరుకుని "నువ్వు ఏమైపోయావోనని ఈగుడిమెట్లమీద నీకోసమే ఎదురు చూస్తున్నాను బాబు" తల్లి మాటలు విని కిరణ్ నిశ్చేష్టుడయ్యాడు. ఆమెకు చెప్పడానికి తనవద్ద జవాబులేదు.

"నువ్వెప్పుడొచ్చావు కాశీకి?" తమ్ముడ్ని అడిగింది విశాలాక్షి. "ఇంటికి వెళ్ళాక అన్నివిషయాలు మాట్లాడుకుందామంటూ అంతా కలసి ఊరు బయలుదేరారు.

కోడలు యాక్సిడెంటులో చనిపోయిందని తెలిసి విశాలాక్షి బాధపడింది. "అమ్మా! నీకో నిజం చెప్పాలి. నిన్ను కాశీలో వదిలి రమ్మని చెప్పింది నీకోడలే. దానికి సరైన శిక్షే పడింది. సునీత మాటలు విని నీకు ద్రోహం చేశాను. నన్ను క్షమించమ్మా!" తల్లిముందు పశ్చాత్తాపపడ్డాడు కిరణ్.

"తప్పునాన్నా! పోయిన కోడలు గురించి ఎప్పుడు అలా మాట్లాడకు" విశాలాక్షి తన ఔదార్యం చాటుకుంది.

★★★★

## ఎరుపెక్కిన మట్టి

**డి.నాగజ్యోతిశేఖర్**

మట్టి మాట్లాడడం మొదలైయ్యింది!
మౌనం చెమట చుక్కల్ని విదిల్చికొట్టి...
ఎండిన డొక్కల్ని డప్పుల్ని చేసి
తిరుగుబాటు గీతమెత్తుకుంది!

మోడువారుతున్న ఆశల్ని
కొడవళ్ళుగా చెక్కుతూ పదునుతేలింది!

గొంతెండిన గుండెల్లో నెత్తుటి బావిని
తవ్వుతూ పోటెత్తింది!

చాళ్ళు తేలిన దేహాన్ని సూర్యునిగా
మండిస్తూ
వీధుల్లో విప్లవ విత్తుల్ని వెదజల్లింది!

పచ్చగా నవ్వడమే తెలిసిన మట్టిప్పుడు
గర్జన మేఘమై ప్రతిధ్వనిస్తున్నది!

నాలుగు చినుకుల్ని విదిలిస్తే
ఐదువేళ్ళను నోటికందించే
మట్టిప్పుడు పిడికిలి బిగించింది!

ఆకలి నాగళ్లెన్ని దున్నినా...
అప్పుల బోర్లెన్ని తవ్వినా...
పంటి బిగువున ప్రాణాల్ని నొక్కిపట్టి
లోకం ముంగిట్లో పంటై విరిసిన
మట్టిప్పుడు సహనం గట్టు దాటి
ఉద్యమ భాస్వరమై మండుతోంది!

జీవాన్నిచ్చే మట్టికిప్పుడైనా
న్యాయం నీటిని అందిద్దాం!
ధర కోల్పోయిన ధరణికిప్పుడైనా ఆదరణ

ఆవరణ కడదాం!
రేపటికల్లా మన విస్తట్లో అన్నమై
దర్శనమిస్తుంది!
అమ్మయి జగతిని బతికిస్తుంది!

అరకను మోసి మోసి
బొబ్బలెక్కిన తన చేతులకు సంఘీభావ
సాంత్వన పూద్దాం!

అరచి అరచి ఎరుపెక్కిన
స్వార్ధం లేని తన స్వరానికి
మన గుండె గొంతుని కలిపి
ఆకుపచ్చటి పాటకు ప్రాణం పోద్దాం!
అన్నదాతకు దన్నవుదాం!






Contact me about a career that can better your financial future while helping others with theirs.

**Thevan Theivakumar**
**Executive Partner**
CLF®

**Phone:** (732) 744-3763
**Cell:** (732) 319-8758
ntheivakuma@ft.newyorklife.com

**New York Life Insurance Company**
379 Thornall Street
8th Floor
Edison, NJ 08837

2016 DIVERSITY JOURNAL DIVERSITY LEADER AWARD
BEST PLACES TO WORK 2017 for LGBT Equality 100% CORPORATE EQUALITY INDEX
training TOP 125

To learn more about our awards and recognition visit: www.newyorklife.com

SMRU1694783 (Exp. 9/30/2018) EOE M/F/D/V/SO

Insure. Prepare. Retire.

**Be good at life.**

NEW YORK LIFE